నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 09, డిసెంబర్ 2022 16 పేజీలు






# పేదల దోస్తీ.. బస్తీ దవాఖాన

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

సూర్యాపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త: వైద్య రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలతోనే ప్రజలకు ప్రభుత్వ వైద్యం పై విశ్వాసం పెరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి

2లో...



## చివరి మజిలీకి..
# తప్పని కష్టాలు

- ప్రారంభానికి నోచుకోని వైకుంఠ దామాలు
- అలంకారప్రాయంగా వైకుంఠదామాలు
- పిచ్చిమొక్కలతో దర్శనం
- దహన సంస్కారాలకు ఇబ్బందులు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : గ్రామాల్లో చివరి మజిలీకి కష్టాలు తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వైకుంఠదామం పేరుతో ఊరూరా స్మశానవాటికలను అభివృద్ధి చేస్తోంది. ఇందు కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు వెచ్చిస్తోంది. మొదటగా ఈ పథకం కింద ఒక్కో దానికి రూ. 10 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. ఆ తరువాత పల్లెప్రగతి కార్యక్రమంలో చేర్చి గత మూడేళ్ల నుండి వాటి వ్యయం రూ. 12. 60 లక్షలకు పెంచారు. నిర్మాణాల భాద్యతలను పంచాయతీలకు అప్పగించి, పర్యవేక్షణ, చెల్లింపులను పంచాయతీరాజ్ శాఖకు బదలాయించారు. పనుల ఆధారంగా పంచాయతీ ఖాతాల ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. కానీ చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో అసంపూర్తి పనులు ప్రారంభానికి నోచుకోకుండా అలంకార ప్రాయంగా ఉన్న వైకుంఠ దామాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. .



## మనఊరు మనబడి ద్వారా పాఠశాలల్లో
# నాణ్యతతో పనులు చేపట్టాలి

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త

మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో నాణ్యతతో పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ వసతుల సంక్షేమ



కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీదర్‌రెడ్డి, విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, విద్యాశాఖ సంచాలకులు దేవసేన ఉన్నతాధికారులతో కలిసి మంత్రి మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆలోచన నుండి వచ్చినదే ప్రతిష్టాత్మకమైన మనఊరు మనబడి కార్యక్రమం అని ఈ కార్య క్రమానికి నిధుల కొరత లేదని పాఠశాలల్లో నాణ్య మైన పనులు చేపట్టి అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. 12 అంశాలతో పనులు పూర్తి చేసిన తర్వాత పాఠశాలలోని గ్రౌండ్‌లను అందంగా

# ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

పెన్‌పహాడ్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:

ఓటుహక్కుకు అర్హత కల్గిన ప్రతిఒక్కరూ ఓటునమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాచారం గ్రామంలోని పాఠశాలలో

## నల్లగొండ టౌన్, ప్రభాతవార్త

జిల్లా అంతటా ఇదే సందడి మొదలైంది. కళ్యాణ మండపాలు కళకళలాడుతున్నాయి. ఊరూరా బాజాభజంత్రీలు మోగుతున్నాయి. పల్లెలు, పట్టణాల్లోని కళ్యాణ మండపాల్లో మ్యూజికల్ బ్యాండ్లు.. పాటల కచేరిల మోత మోగుతోంది.

# పెళ్లిళ్ల జోరు.. ధరలతో బేజారు



## నిర్దేశించిన ఎకరాలకందని..
# లిఫ్టు నీరు

- ప్రత్యామ్నాయ మార్గాలపై రైతుల దృష్టి
- పథకాలను పునరుద్దరించాలంటున్న రైతులు

నడిగూడెం, ప్రభాతవార్త

పల్లె సీమలను పచ్చదనంగా మార్చాలనే ఉద్దేశ్యంతో పాలకులు ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. దేశంలో నూటికి 70 శాతం మేరకు ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే నీటి వనరులు కల్పించాలి. ఈ క్రమంలోనే వ్యవసాయ రంగ పురోభివృద్ధికి ప్రభుత్వాలు ఎన్నో ప్రాజెక్టులను నిర్మించింది. ఇప్పటికీ రైతులు చెరువులు, ప్రాజెక్టుల కింద వరి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గ్రామాల్లో సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు నీరందించాలనే ఉద్దేశ్యంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. నిర్దేశించిన ఎకరలకు నీరందించాలన్నదే



## చివరి మజిలీకి తప్పని కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చిట్యాల మండలంలోని కొన్ని గ్రామాల్లో వైకుంఠ దామాల నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభించడంతో వినియోగంలోకి వచ్చాయి. వెలిమినేడులో నిర్మాణ పనుల విషయంలో అధికారులు ఎన్ని గడువులు దాటినా పూర్తి కాకపోగా రికార్డుల్లో పూర్తి అయినట్లు చూపుతున్నా ఇంత వరకు అందుబాటులోకి రాలేదు. వనిపాకల, వెంబావి గ్రామాల్లోని స్మశానవాటికల నిర్మాణ పనులు పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో అందుబాటులోకి రాకుండా అలంకారప్రాయంగా ఉన్నాయి. దీంతో ఆ గ్రామాలోల దహన సంస్కారాలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**నాణ్యతకు తిలోదకాలు...**

నిర్మాణ సమయంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అవి పూర్తి కాకుండానే గోడలకు బీటలు వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం పూర్తి స్థాయిలో దృష్టిసారించకపోవడంతో, వాటి పనుల తీరు ప్రారంభానికి నోచుకోక ముందే నేడు బహిర్గతమవుతుంది. ఏళ్ల పాటు ఉండాల్సినవి ఇప్పుడే దెబ్బతింటున్నాయి.

**సమస్యలు ఇవే... పరిష్కరిస్తే మేలే...**

వెలిమినేడులో దహన వాటిక(బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్)పైన చిన్న గద్దె నిరి ్మంచడం, నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన ట్యాంకుకు నీళ్ల వెళ్లే మార్గంలో పగిలిన పైపులను తిరిగి అమర్చడం, స్నానాల గదులలో, దింపుడు కల్లానికి రంగులు వేయడం, వీటితో పాటు ముఖద్వారానికి సూచిక బోర్డులు రాయడం. మూత్రశాలల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేయాల్సి ఉంది. వనిపాకలలో స్మశానవాటిక ముఖద్వారం నుండి లోపలికి వెళ్లే దారిలో ఓ రైతు పత్తి పంట సాగు చేసుకుంటున్నాడు. దీంతో ఆ శ్మశానవాటికలకు దారి లేకుండా పోయిందని పలువురు గ్రామస్తులు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారిణి వివరణ కోరగా దారి ఉందని, పంట సాగు చేస్తున్న విషయం తమ దృష్టికి రాలేదన్నారు. ఒకవేళ ఆ దారిలో వెళ్తుంటే ఎవరైనా అడ్డు తగిలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతాం: శంకర్‌బాబు, పంచాయితీరాజ్ ఏఈ, చిట్యాల**

పనులు గత ఐదు నెలల క్రితమే పూర్తయ్యాయి. పెండింగ్ పనులు మా దృష్టికి రాలేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏమైనా పనులు మిగిలి ఉంటే వెంటనే పూర్తి చేయించేలా చర్యలు చేపడతాం.

**వైకుంఠదామాన్ని వాడుకలోకి తీసుకురావాలి: దేశబోయిన స్వరూప, నర్సింహ, ఎంపిటిసి, వెలిమినేడు**



వైకుంఠదామంలో స్నానాలు చేయడానికి వేర్వేరుగా స్నానపు గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ చెత్త చెదారంతో నిండిపోయాయి. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠదామాలు నిరుపయోగంగా మారాయి. వినియోగంలోకి రాకముందే శిథిలావస్థకు చేరి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. అసంపూర్తిగా ఉన్న కొద్ది పాటి పనులను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

**త్వరలో వినియోగంలోకి తీసుకొస్తాం: దేశబోయిన మల్లమ్మ పాపయ్య యాదవ్, సర్పంచ్, వెలిమినేడు**



నిర్మాణ పనులు అన్నీ పూర్తి అయ్యాయి. కానీ సూచిక బోర్డులు రాయించడం, పగిలిన నీటి పైపులను సరిచేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి చిన్నపాటి పనులు ఉన్నాయి. వీటిని పూర్తి చేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకువస్తాం.

## నిర్దేశించిన ఎకరాలకందని లిఫ్టు నీరు

**(మొదటి పేజీ తరువాయి..)**

పాలకుల లక్ష్యం. ఈ క్రమంలో 1955, డిసె ంబర్ 10వ తేదీన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ. 132.32 కోట్లను వెచ్చించి ప్రాజెక్టును నిర్మించి 1967లో ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు కుడి, ఎడమ కాలువలను నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ రెండు కాలువల పరిధిలో 11 లక్షల ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఎడమ కాలువ పరిధిలో నిర్దేశించిన ఎకరాలకు నీరందాలనే ఉద్దేశ్యంతో 1977లో ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి అప్పటి ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. ఎడమ కాలువ పరిధిలో ఇప్పటి వరకు 42 ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. లక్ష ఎకరాల సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ ఎత్తిపోతల పథకాల కింద కేవలం 30-35 వేల ఎకరాలకు మాత్రమే నీరందుతుందని రైతులు పేర్కొంటున్నారు. నిర్దేశించిన ఎకరాలకు నీరందకపోవడంతో భూములు బీళ్లుగా ఉంటున్నాయి. కొందరు రైతులు బోర్లు, బావులు, బావులను నిర్మించుకుని వరి సాగు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రైతులపై అదనపు భారం పడుతుంది. ఎత్తిపోతల పథకాల డిజైన్ నిర్మాణంలో లోపాలు ఉండడంతో నిర్దేశించిన ఎకరాలకు నీరందడం లేదు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు కొన్ని పథకాలను పునరుద్ధరించారు. ఆ తరువాత నిర్వహణ లోపం కారణంగా పరిస్థితి యధాస్థితికి చేరింది. 2014లో రైతు కమిటీలను రద్దు చేశారు. కొ ంత కాలం ఎన్నెస్పీ, ఐడిసి అధికారులు పథకాలను నిర్వహించగా కొంత కాలం రైతు కమిటీలు పథకాల నిర్వహణ భాధ్యతలు చేపట్టారు. రైతుల మధ్య సమన్వయలోపంతో రైతు కమిటీల నిర్వహణ అంతంతమాత్రంగానే కొనసాగింది. ఆ తరువాత ప్రభుత్వం రైతు కమిటీలను రద్దు చేసి నీటి సంఘాల ఎన్నికలను నిర్వహించింది. ప్రస్తుతం నీటి సంఘాల ఎని ్నకలు కూడా నిర్వహించకపోవడంతో ఎన్నెస్పీ అధికారులే తిరిగి ఎత్తిపోతల పథకాల నిర్వహణ భాధ్యతలు చేపట్టారు. తరుచుగా మోటార్లు కాలిపోవడం, నిర్మాణ డిజైన్‌లో లోపాలు చోటుచేసుకోవడం, తాత్కాలికంగా పనిచేస్తున్న సిబ్బందికి సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడం తదితర కారణాలతో సదరు పథకాల నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. దీంతో రైతులు ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏర్పాటు చేసుకుని వరి సాగు చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని రాజకీయపక్షాలు, రైతు సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టిన సంఘటనలు తెలిసిందే. ఇప్పటికీ కూడా సదరు పథకాలను ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వహించి నిధులు మంజూరు చేసి లోపాలను సవరించి నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా లిఫ్టులపై ఎంతో మంది ఆపరేటర్లు, లస్కర్లు తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేస్తున్నారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకపోగా సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడిందంటున్నారు. కొందరు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుని వెళ్లిపోయారు. ఏది ఏమైనప్పటికీ నిర్దేశించిన ఎకరాలకు నీరందితేనే ఎత్తిపోతల పథకాల లక్ష్యం నెరవేరుతుంది. లేని పక్షంలో పథకాల కింద వరి సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

**సక్రమంగా నిర్వహించాలి: ఏనుగుల వీరాంజనేయులు, రైతు**

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వహించాలి. కొంత కాలం ప్రభుత్వం, మరికొ ంత కాలం రైతు కమిటీలు నిర్వహించడం సరైంది కాదు. డిజైన్‌లో లోపాలను గుర్తించి సవరించాలి. పథకాల పునరుద్ధరణకు, మోటార్ల మరమ్మత్తులకు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలి. పల్లె సీమల్లో బీడు భూములకు మహర్ధశ కలగాలంటే ఎత్తిపోతల పథకాలు పూర్తి స్థాయిలో పనిచేయాలి. ఈ మేరకు ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాలి.



## పేదల దోస్తీ.. బస్తీ దవాఖాన

**(మొదటి పేజీ తరువాయి..)**

గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో 1వ వార్డ్ కుడకుడలో బస్తీ దవాఖానాను మంత్రి ప్రారంబించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బస్తీలలో సుస్తీని పొగొట్టేందుకు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు వారి బస్తీలలోనే ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని, బస్తీ దవాఖానల ద్వారా మంచి వైద్యంతో పాటు పైసా ఖర్చు లేకుండా వైద్యం, 120 రకాలపరీక్షలు, మందులు అందుతున్నాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం, పేద ప్రజలకు ఇంటి వద్దే ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్ర కెసిఆర్ బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్తీ దవఖానాల్లో డాక్టర్, నర్స్‌తో పాటు సపోర్టింగ్ స్టాఫ్ అందుబాటులో ఉంటారని తెలిపారు. 2014 కు ముందు గత పాలకుల హయంలో మాములు రోగాలకు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే నే భయపడటం తో పాటు ప్రజలు అనేక అంటు వ్యాధుల తో ఇబ్బంది పడిన పరిస్థితులు ఉండేవన్న మంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్య స్థితి గతుల విషయం లో అనేకమైన అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు. ఎక్కడి కక్కడ మెడికల్ కళాశాలలు, ఏర్పాటు చేసి పేదలకు నాణ్యమైన వైద్యంను అందిస్తున్నారని కొనియాడారు. గతంలో ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాలంటే ఆమడ దూరం పారిపోయే రోజుల నుండి ప్రసూతి అంటే ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్ళాలనుకునే విధంగా వైద్యం రంగం అభివృద్ధి జరిందన్నారు. మండల కేంద్రాల్లో , మారుమూల ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిత్యంపెరుగుతున్న రోగుల తాకిడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శం అని మంత్రి అన్నారు. వైద్యం, విధ్య విషయం లో ఏ సమాజం అయితే ముందు ఉంటదో ఆ సమాజంను మంచి సమాజంగా గుర్తింపు లభిస్తుందన్న మంత్రి , ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న వైద్య రంగం కోసం తీసుకున్న అనేక పథకాలు, చర్యలతో రాష్టం ఆరోగ్య తెలంగాణగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ బస్తీ దవాఖాన లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపు నిచ్చారు. అనంతరం బస్తీ దవాఖానలో మంత్రి జగదీష్ రెడ్డి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పెన్ పహాడ్ ఎంపిపి నెమ్మాది బిక్షం, గుర్రం సత్యనారయణ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిళ్ల జోరు .... ధరలతో బేజారు

**మార్చి 19 వరకు సందడి...**

ఈ నెల 18 వరకు, ఆ తర్వాత 2023లో జనవరి 25 నుండి మార్చి 19 వరకు వివాహాలకు ముహూర్తాలున్నాయి. కళ్యాణాలతో పాటు నిశ్చయ తాంబూలాలు. గృహ ప్రవేశాలు చేయనున్నారు.

**ఊపందుకున్న వ్యాపారాలు...**

శ్రావణ మాసంలో వివాహాలు జరిగాయి. ప్రస్తుతం పెళ్లిళ్లకు అనుకూలమైన గడియలు వచ్చాయి. పెళ్లి సందడి మొదలవడంతో వివిధ వ్యాపారాలు జోరందుకున్నాయి. వస్త్ర, బంగారు వ్యాపారాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. కళ్యాణ మండపాలు మూడు నెలల ముందుగానే బుక్ అయ్యాయి. ఒక్కో మందిరంలో రోజుకు రెండు, మూడు వివాహాలు జరిగేలా ఏర్పాట్లు చేశారు. నెలల ముందుగానే ఇవి బుక్ అయ్యాయి.

**18న దివ్యమైన ముహూర్తం...**

ఈ నెల 18న దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆ ఒక్కరోజు వేలాది పెళ్లిళ్లు జరగనున్నాయని పురోహితులు చెబుతున్నారు. దీంతో కళ్యాణ మండపాలు లభించక చాలా మంది ఆలయాల్లో వేడుకలు జరిపించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వీటిల్లో కూడా అవకాశాలు లేకపోవడంతో కొందరు ఇళ్ల వద్ద, మరికొందరు ఇతర ప్రాంతాల్లో పెళ్లిళ్లు జరిపించేందుకు సిద్దమయ్యారు.

**గిరాకీ పెరిగి ... చుక్కల్లో ధరలు:**

అలంకరణలో నిపుణులు, ట్రావెల్స్, బాజాభజంత్రీలు వంట వారు, ఆర్కె స్ట్రా, శుభలేఖల ముద్రణ సంస్థలు, పూల వ్యాపారాలు, పాన్ దుకాణాలు, సప్లయర్స్, షామియానా హౌస్‌లు, క్యాటరింగ్, ఫోటో- వీడియోగ్రాఫర్లకు గిరాకీ పెరిగింది. దీంతో ఆయా విభాగాల్లో ధరలు పెంచేశారు. చిన్నా చితక శుభకార్యాలకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈసారి మూఢాలు రావడంతో చాలా వరకు ముహూర్తాలు నిలిచిపోయాయి. డిసెంబర్‌లో మార్గశిర మాసం ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వివాహాలు జోరందుకున్నాయి. డిసెంబర్ 2, 3, 4 వరకు వేలాది పెళ్లిళ్లు జరిగాయి. డిసెంబర్ 7, 8, 9, 10, 11, 14, 16, 17, 18 కళ్యాణాలకు మంచి మహూర్తాలని పురోహితులు చెబుతున్నారు. వీటిలో 8, 14, 17, 18 తేదీలలో దివ్యమైన ముహూర్తాలున్నట్లు వివరిస్తున్నారు.

**చేతినిండా పని:**

చక్రి, ఫ్లవర్ డెకరేటర్ నేను సప్లయిర్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్నాను. రెండేళ్లుగా సంక్షోభాన్ని ఎదుర్కొన్నాం. ఆర్థికంగా నష్టపోయాం. ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. వివాహ ముహూర్తాలు అధికంగా ఉండడంతో ఆర్డర్లు ఎక్కువగా వచ్చాయి. చేతినిండా పని దొరికింది. ఒక్క రోజు రెండు, మూడు పెళ్లిల్లు జరగనున్నాయి. దీంతో ఇతర ప్రాంతాల నుండి తీసుకువస్తున్నాం.

## మనఊరు మనబడి ద్వారా పాఠశాలల్లో నాణ్యతతో పనులు చేపట్టాలి

రూపొందించాలని, అవసరమైన చోట గ్రామ పంచాయతీల ద్వారా గ్రీన్ బడ్జెట్ వినియోగించుకోవాలని, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేయాలని, ఎంపిక చేసిన పాఠశాలల్లో సోలార్ ప్లానెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ మండలంలోని రెండు సూ ్కళ్లను గుర్తించి డిసెంబర్ చివరిలోగా అందంగా పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే మార్చి చివరిలోగా మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అం దుకు అనుగుణంగా అధికారులు క్షేత్రసా ్థయిలో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ దీపక్‌తివారి వివరిస్తూ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా 251 పాఠ శాలల్లో మౌళిక వసతులు కల్పించడం జరుగు తుందని, పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిం దని, రూ.30 లక్షల లోపు పనుల కోసం 225 పాఠశా లలను, రూ.30 లక్షల పైగా ఖర్చు అయ్యే పనుల కోసం 26 పాఠశాలలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణరెడ్డి, రోడ్డు భవ నాల ఈఈ శంకరయ్య, పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అం డాలు, మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి



తెలిపారు. అనంతరం స్థానిక వననర్సరీని పరిశీలించారు అదే విదంగా గ్రామానికి చెంది న పేరం శుభకీర్తి శ్రీనిధి న్యూ ఏంటర్ ప్రరైజేస్ కింద రూ.లక్ష రూపాయల రుణం పొంది టైలర్ షాప్ నిర్వహిస్తూ స్వయం పొందుతుండగా రుణ గ్రహిత ను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీడి సంజీవ రావు, తహసీల్దార్ శేషగిరి రావు, ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాసు, ఎంపీవో నరేష్, ఎపియం అజయ్ నాయక్, ఏపీ వో రవి, ఆర్ఐ స్వప్న, సీసీలు సైదులు, చెన్నయ్య పాల్గొన్నారు.

# బాబోయ్ .....హనుమంతుని గుడికి 30 వేల బిల్లట



*తుంగతుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని ఆంజనేయ గుడికి విద్యుత్ శాఖ అధికారులు 30 వేల రూపాయలు బకాయి పడిందని షాక్ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని అంగడి సెంటర్లో ఉన్న పెద్ద చింత చెట్టు క్రింద పురాతన కాలానికి చెందిన ఆంజనేయుని విగ్రహం ఉన్నది . గత కొన్ని సంవత్సరాలుగా భక్తులు పూజలు చేసేవారు. కాలక్రమేన తుంగతుర్తి పోలీస్ స్టేషన్కు హనుమంతుని భక్తి కలిగిన సీఐ గంగారం రావడంతో స్థానిక భక్తులతో కలిసి వారి సహకారంతో చుట్టూ గుడిని కట్టించాడు. ఆనాడు గుడి నిర్మాణంలో ప్రత్యేక పాత్ర పోషించిన మండల కేంద్రానికి చెందిన ఎనగందుల సంజీవ, ఆంజనేయ భక్తుడు కావడం తో పోలీస్ అధికారి కోరిక మేరకు తన పేరు మీద గుడికి మీటర్ తీసుకున్నాడు. కొన్ని సంవత్సరాలు బిల్లు కూడా చెల్లించాడు. కాలక్రమేనా పది సంవత్సరాలుగా కేవలం గుడిలో ఒక బల్బు మాత్రమే వెలుగుతుండేది. ఇప్పుడు ఆ బల్బు కూడా లేదు. కానీ ఆరోజు ఆంజనేయుని ఉన్న భక్తి తో చేసిన పని.... నేడు సంజీవ కు శాపంగా మారి అక్షరాల 30 వేల రూపాయలు, బిల్లు రావడంతో కంగుతిన్నాడు... దీంతో మీటర్ నీ పేరు మీద ఉందని అట్టి బకాయి నువ్వే కట్టాలని కోరారు. దీంతో సంజీవ బిల్లు కట్టకపోవడంతో అతడి నివాసం ఉంటున్న ఇంటికి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. తన ఇంటి లో ఉన్న మీటర్ పై ఎలాంటి బకాయిలు లేకపోయినా గుడిలో ఉన్న మీటరు నీ పేరు మీదే ఉందని అది, నీవే కట్టాలని హెచ్చరిస్తూ గత రెండు రోజులు క్రితం సొంత ఇంటి కరెంటును కట్ కట్ చేశారు. దీంతో గుడిలో ఉన్న మీటరుకు నాకు సంబంధం ఏమిటి ఆరోజు అందరూ భక్తులు కోరిక మేరకు మీటర్ తీసు కున్నానని దానిమీద కరెంటు బకాయి నాకు సంబంధం లేదని లబో దిబోమంటున్నాడు. తన ఇంటికి కరెంటు కట్ చేయడంతో దోమల బాధతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గ్రామంలో ఉన్న ఆంజనేయ గుడి గ్రామ సమస్య , తాను ఆంజనేయ భక్తుడు కావడమే శాపమా అని బాధపడుతూ, జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యుత్ అధికారులు న్యాయం చేసి తన ఇంటికి కరెంటును పున రుద్ధరించాలని కోరుతున్నాడు.

# పల్లె ప్రగతి పనులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు జిల్లా పరిషత్ సీఈఓ సురేష్




*ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* తెలంగాణా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం పల్లెప్రగతి కార్యక్రమాలు నిర్లక్ష్యం చేస్తే బాధ్యులయిన వారిపై చర్యలు చేపట్టబడతాయని జిల్లా పరిషత్ సీఈఓ సురేష్ అన్నారు. గురువారం మండలములోని కోటి నాయక్ తండ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి పల్లెప్రగతి లో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా, గ్రామంలోని స్మశాన వాటిక,డంపింగ్ యాడ్ నర్సరీ లను సందర్శించి, కార్యదర్శిలకు సూచనలు చేస్తూ, గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు స్మశాన, వాటికలో నిర్వహించేలా చూడాలని,అలాగే షెడ్ యందు కంపోస్టు తయారీ నిరంతరము జరగాలని, నర్సరీలో లక్ష్యం మేరకు మొక్కలు పెంపు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాల్సూర్, ఎంపీవో సంజీవ్, ఏపీఓ ఈశ్వర్ సర్పంచ్ మంగమ్మ సర్పంచ్, మంగ్యా, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సిబ్బంది లింగా పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



*సూర్యాపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* బీసీల సమస్యలపై బీసీలను చైతన్యం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి, యువజనుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రంలో పోరుయాత్ర చేస్తూ నేడు సూర్యాపేట కు రావడం జరిగింది. ఈ సందర్భంగా వేలాదిమంది భారీ ర్యాలీ విద్యార్థులతో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ కుమార్.బి.సి సంక్షేమ జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ్మా. జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్ కొత్త బస్టాండ్ వద్ద స్వాగతం పలికారు అనంతరం ఎంజి రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావ్ పూలె విగ్రహానికి మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం 60ఫీట్ల రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ లు రాజ్యాధికారం కోసం పోరాడాలి అని అన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను, వైద్యాన్ని జాతీయం చేయాలనీ అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు బకాయిలు విడుదల చేయాలనీ అన్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ రాజ్యాన్ని ఎలాడం లో మాత్రం ఎంతో వెనుకబడి ఉన్నారని అన్నారు. బీసీ లు ఇప్పటికైనా చైతన్యం అయ్యి రాజ్యాధికారం కోసం పోరాడాలని బీసీ లకు పిలుపునిచ్చారు. ఈ పోరుయాత్ర లో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘం నాయకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పోరుయాత్ర కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్యు వెంకన్న, తన్నీరు రాం ప్రభు,బూర మల్సూర్, అక్కెనపల్లి జానయ్య, కోడి లింగయ్య, దాసరి వెంకన్న, జక్కుల రామచందర్, ప్రశాంత్, నాగవెల్లి రాజేష్, నితిన్ నాయుడు, రాహుల్, పోలోజు మహేష్, తగుళ్ల జనార్దన్ యాదవ్, భారీ అశోక్ మరిపల్లి సూర్య, కోల కర్ణాకర్, బంటు సందీప్, వెంకటేష్ నాయక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

*ఆలేరు టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా కాంగ్రెస్ భవనం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా బాణ సంచులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే నాయకత్వంలో హిమాచల్ ప్రదేశ్ లో అధికారం దక్కించడంతో కార్గేకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో కూడా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి హయంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఆలేరు ఎంపీపీ అశోక్, కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, నీలం వెంకటస్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, వల్లపు ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జూకంటి సంపత్, కర్రే అజయ్, పర్రె రమేష్, మక్సుద్, జావేద్, జెల్లి నాగరాజు, కంటి నాగరాజు, ఐలి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పాలిటి వరం సీఎం రిలీఫ్ ఫండ్ : మొరిశెట్టి ఉపేందర్

*అర్వపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదల పాలిటి వరం లాంటిదని టిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల బిక్షం రూ 20,500, నలుగురి రణధీర్ 20,500, కుంభం సోమయ్య 16,000/, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు ,కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, కుంభం సోమయ్య, నిమ్మల యాదయ్య, చింతల సురేష్, ఎల్లంల మల్లయ్య, రూపని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి



*అర్వపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంభం అంజయ్య కు చెందిన గేదె మేత మేస్తుండగా ట్రాన్స్ఫార్మర్ స్టే వైర్ తెగి పడడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదె విలువ 20,000 ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



*మోతె, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. సిఐ ఆంజనేయులు, ఎస్ఐ,బి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అన్నారుగూడెం గ్రామానికి చెందిన పంది నరేష్ తండ్రి ముత్తయ్య ఎస్ఆర్ఎస్పి కాలువలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. గత 16 రోజుల్లో రోజుల నుండి తన భర్త నరేష్ కనబడట్లేదని భార్య హేమలత పోలీసులు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. మృతునికి ఇద్దరు కుమారులు కలరు.

# వికలాంగులకు అండగా ప్రభుత్వం

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్




*దేవరకొండ, డిసెంబర్ 08, ప్రభాతవార్త:* ప్రభుత్వం వికలాంగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని గిరిజన భవన్ లో వికలాంగులకు రూ. 24 లక్షలతో అందిస్తున్న పరికరాలను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు, భవిష్యత్తులో మరిన్ని ప్రాణాలికలతో ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖను ముందుకు తీసుకువెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి, నరసింహ, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, పిడి, సిడిపిఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిట్యాలలో మండలి చైర్మన్, ఎమ్మెల్యే పర్యటన

*చిట్యాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

చిట్యాల పురపాలికలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు కలిసి పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డు సమీపంలో నూతనంగా నిర్మించనున్న దుకాణ సముదాయ భవన నిర్మాణ పనుల శంఖుస్థాపన, భువనగిరి రోడ్డులో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారని తెలిపారు. పట్టణంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రతి ఒక్కరు పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వృద్ధురాలిని అనాధాశ్రమంలో చేర్పించిన హరికృష్ణ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



పలు కారణాలతో ఇల్లు వదిలి వచ్చిన అనాధలు, మానసిక వికలాంగులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పిస్తున్న ఆశ్రమాల్లో చేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన యువకుడు, యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ. గత రెండు రోజులుగా చిట్యాల రైల్వేస్టేషన్‌లో ఉంటున్న అనాధ వృద్ధురాలు నాగమణి గురించి తెలుసుకున్న ఆయన గత రాత్రి అక్కడికి చేరుకుని ఆమెకు ఆహారం, మంచి నీటితో పాటు దుప్పటిని అందించారు. గురువారం యువకులు లింగస్వామి, అనిల్, రవితేజ, వంశీ, శివలతో కలిసి హరికృష్ణ వృద్ధురాలి దగ్గరికి వెళిల ఆమెను నార్కెట్‌పల్లిలోని ఆదరణ అనాధ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ ఆశ్రమ నిర్వాహకురాలు కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 08 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరిం చారు. అనంతరం గరుడ వాహనసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరుకల సంఘం అధ్యక్షులుగా అంజన్

*ఆలేరు టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

ఆలేరు నగర పురపాలక సంఘం 4వ వార్డుకు చెందిన కుతటి అంజన్ కుమార్‌కు ఎరుకల సంఘం యాదాద్రి బువనగిరి జిల్లా యూత్ అధ్యక్షుడిగా గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, యూత్‌ను ప్రోత్సహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని కొనియాడారు. అనంతరం ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మరియు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెతి రాములు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సారబు సంతోష్, బీజని బాలరాజు బీజని మధు పత్తి వెంకటేష్ ఫయాజ్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ పాలన అంతం...బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

*చిట్యాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



కెసిఆర్ రాచరిక పాలనను అంతం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. చదువు కోసం, సామాజిక న్యాయ సాధన కోసం ఈ నెల 2న పాలమూరులో చేపట్టిన బీసీ విద్యార్థి, యువజన పోరు యాత్ర 7వ రోజు యాత్ర గురువారం మున్సిపల్ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కనకదుర్గ కూడలిలోని మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించి ఆయన మాట్లాడారు. బడుగు బలహీనవర్గాల విద్యార్థులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంచిస్తూ ప్రైవేట్ యూనివర్సిటీ తీసుకువచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలలోని పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 12 లక్షల మంది పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను మూడున్నరేళ్లుగా విడుదల చేయడం లేదని తెలిపారు. ఎమ్మెల్యేలకు విచ్చలవిడిగా జీతాలు, ఉద్యోగులకు పిఆర్‌సి పెంచుతున్న సీఎం పేద విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందించాలని, మండలానికి ఒక గురుకుల పాఠశాల, నియోజకవర్గానికో కళాశాల, జిల్లాకో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలంటే వంద మందికో బెల్టుషాపు, వెయ్యి మందికో వైన్స్, మూడు వేల మందికో బార్ తెరిపించారని ఆరో పించారు. మద్యం దుకాణాలు కాదు పాఠశాలలు కావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, నడిగోటి సంతోష్, కదారి దేవేందర్, దూదిగామ మత్స్యగిరి, పిల్లుట్ల కమల్, వల్లపు హరికృష్ణ, వేంపల్ల మణి, రెముడాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు యూనిఫామ్ పంపిణీ చేసిన మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్

*చింతపల్లి డిసెంబర్ 08 ప్రభాతవార్త*






రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పని చేసు ్తందని మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్ పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో గల మార్కెట్ యార్డులో గురువారం ప్రారంభించిన షాపింగ్ కాంపె్లక్స్, సిసి రోడ్ల నిర్మాణ పనుల కోసం ఏరా ్పటు చేసిన సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హాజరై షెడ్ల నిర్మాణం, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చే శారు. ఈ సమావేశానికి అధ ్యక్షత వహించిన మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, రైతులకు అండగా ఉంటూ రైతాంగ సమస ్యల ను ఎప్పటికపుడు పరిశీలిస్తూ మార్కెట్ యార్డుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత ్వం పని చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత ్వం చేపట్టి దేశంలోనే అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు. మూడు జిల్లాల కూడలి అయిన మాల్ మార్కెట్ యార్డు సుమారు 6 మం డలాల రైతులకు ఈ మార్కెట్ యార్డ్ ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో రైతుల ధాన్యం నిల్వల కోసం మార్కెట్ యార్డు లో గోడౌన్లను కూడా ఏరా ్పటు చేయడం జరిగిందన్నారు. మార్కెట్ యార్డులో పని చేసే 27 మంది హమాలీలకు రూ.47వేల వ్యయంతో యూనిఫాంను కూడా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో పని చేసే హమాలీలకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమి టి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణరెడ్డి, జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, సర ్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, మార్కెటింగ్ ఏడి, మార్కెటింగ్ శాఖ సెక్రటరీ రఘుపతిరెడ్డి, మార్కెటింగ్ కమిటి డైరెక ్టర్లు, ట్రేడర్‌లు, టిఆర్ఎస్ నాయకులు మాసా భాస్కర్, మల్లోజు జగనాచారి, కాశగోని యాదగిరి, డి.నగేష్, పిఏసిఎస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, సర్పంచ్‌లు, కె.రవీందర్‌గౌడ్, ఎంపిటిసి శ్రీశైలం, రాష్ట్ర నాయకులు భాస్కర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ వేడుకలు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



హిమాచల్‌ప్రదేశ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల గురువారం గురువారం క్లాక్ టవర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపిపి జిల్లేపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్‌లు మాట్లాడుతూ హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 68 స్థానాలకు గాను 39 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. బిజెపి పతనం ప్రారంభమైందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా ఐక్యతతో కృషి చేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, గౌతమ్, పుట్ట చందు, సైదులు, రాజు, అజయ్, గుండబోయిన నర్సింహ, నాంపల్లి నరసింహ, జోగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వినోద్‌కు ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



కండరాల క్షీణత వ్యాధితో భాదపడుతున్న భాదితునికి ఉదయ్ సుందర్ కోలపల్లి హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మండలంలోని నేరడ గ్రామానికి చెందిన పగిళ్ల వినోద్‌కుమార్ గత కొన్నేళ్లుగా కండరాల క్షీణత వ్యాధితో భాదపడుతున్నాడనే విషయం మిత్రుల ద్వారా తెలుసుకున్న ప్రవాస భారతీయుడు ఉదయ్ సుందర్ కోలపల్లి తన పేరున ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో వినోద్ వైద్య ఖర్చుల నిమిత్తం సమకూర్చిన రూ. 5 వేల నగదును ఆ సంస్థ ప్రతినిధులు గురువారం భాదితునికి అందజేశారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్





*కొండమల్లేపల్లి ,08,డిసెంబర్,ప్రభాతవార్త:* తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘన ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని దేవరకొండ శాసనసభ్యులు, నల్లగొండజిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఊరు, మనప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండలం దంజిలాల్ తండాలోమ రూ. 20లక్షతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ తండాలలలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. రవీంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ప్రతి నెల పల్లె ప్రగతికింద నిధులు మంజూరుచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని, సిఎం కెసిఆర్ వచ్చాక ఆసరాపెన్షన్లు, ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, షాధిముబారక్, కెసిఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందచేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చి, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీటవేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధినుంచి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కంభం శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జెడ్‌పిటిసి సలహాదారుడు పసునూరు యుగేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, స్థానిక సర్పంచ్ రమావత్ లలిత భీమ్‌సింగ్, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, రమావత్ లాలునాయక్, రాములు, రమావత్ తూలిసిరామ్, నేనావత్ భద్రు, అంగోతు పవన్, రమావత్ శ్రీను నాయక్, రమావత్ శ్రీను నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, విద్యార్థినులపై దాడులను ఆరికట్టాలి



*మాడ్గులపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:* మహిళలు, విద్యార్థినిలపై జరుగుతున్న హింస, దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని ఆరోపించారు. గురువారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల మానవ హక్కులను కాపాడుకుందాం మహిళలపై, విద్యార్థులపై, విద్యార్థినీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళపై జరుగుతున్న దాడులను ఆత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని ఆరోపించారు. ఐద్వా మండల కార్యదర్శి తంగేళ్ల నాగమణి మాట్లాడుతూ దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికి మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు పూరి ్తగా విఫలం చెందాయని విద్యార్థులను మహిళలను ముక్కలు ముక్కలుగా నరికి వేస్తుంటే మహిళలకు రక్షణ కల్పించడంలో నిందితులను శిక్షించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తుంటే వివక్షతకు గురి అవుతున్నారని వీటన్నింటికి కారణం మద్యం విచ్చలవిడిగా దొరకడం వలన మహిళలపై, విద్యార్థినీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికి వాటిని అమలుపర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపిటిసి చలబట్ల చైతన్య, ఐద్వా మిర్యాలగూడ పట్టణ సహాయకార్యదర్శి ఎస్‌కె. కరీంమున్నీసా, పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎం. వసంతకుమారి, ఉపాధ్యాయులు షేక్ జేబుఉన్నీసాబేగం, కల్పన విద్యార్థులు తేజస్వీని, భవాని, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించి , సూచనలిచ్చిన జిల్లా కలెక్టర్





*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 08 ప్రభాతవార్త* నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున ్న పథకాలు, అభివృద్ధి పనులను సూరా ్యపేట జిల్లా కలెక్ట ర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించి పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలిచా ్చరు. స్థానిక 14వ వార్డులో నర్సరీని పరిశీలించి మొక్కలు పెంచుతున్న విధానం, మొక్కలు నాటిన శాతాన్ని వన సంరక్షణ పనుల పురోగతిపై మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును అడగగా, 90 శాతం మొక్కల పెంపకం, వన సంరక్షణ పనులు వంద శాతం పూర్తయినట్లు కమీషనర్ వివరించారు. పార్క్‌కు కేటాయించిన స్థలం రికార్డుల ప్రకారం ఒక ఎకరం 7 కుంటలకు గాను 34 కుంటలు మాత్రమే స్థలం ఉందని ఆయన దృష్టికి తేగా ఉన్న స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్ సరితకు అదేశించారు. సమీకృత మార్కెట్ నిర్మాణ స్థలం కోరు ్టలో ఉందని క లెక్టర్ దృష్టికి తెచ్చారు. రామాపురంలో ఏర్పాటు చేసే బస్తీ దవాఖానా పనులను పరిశీలించారు. అక్కడకు వచ్చిన డిఈ రమేష్‌కుమార్‌ను మన ఊరు - మన బడుల పనులపై ప్రశ్నించగా నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల, మండలంలోని కల్లూరు, పెంచికల్‌దిన్న, దిర్శించర్ల పాఠశాలల్లో నిర్మాణాలు జరుగుతు నా ్నయని పేర్కొనా ్నరు. పాత నేరేడుచర్లలో సుమారు రూ. కోటితో నిర్మిస్తున్న వైకుంఠదామం పనులను పరిశీలించి మిగిలిన పనులను త ్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఓటర్ల నమోదు కా ర్యక్రమాన్ని పరిశీలించి మరణ ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలన్నా రు. నేడు ఓటర్ నమోదు చివరిరోజు అయినందున వెంటనే కంప్యూటరీ కరణ చేయాలని సూచించారు. స్థానిక 15 వ చౌక ధరల దుకాణంలో నిల్వ వివరాలను, రికార్డులను, తూకాన్ని పరిశీలించి లబ్దిదారులకు పంపిణీ చేసే విధా నాన్ని సమీక్షించారు. అక్కడకు వచ్చిన లబ్దిదారులను ప్రతి నెల సక్రమంగా రేషన్ ఇస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. సరుకులకు డబ్బులు ఏ విధంగా తీసుకుంటునా ్నరని డీలర్‌ను అడగగా బియ ్యం పంపిణీ ఉచితమే అనా ్నరు. విజయదుర్గ ఆలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత ్సవంలో రెండవ రోజు కలెక్టర్ పాల్గొనగా, ఆలయ కమిటి పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, తహసిల్దార్ వాసికర్ల సరిత, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంపిడివో శంకరయ్య, డిప్యూటి తహసిల్దార్ నలబోలు స్రవంతి, ఎంపివో విజయ నిర ్మల, ఏపివో శేఖర్, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, జితేందర్‌రెడ్డి, నాగయ్య, తాళ్లూరి సాయి, ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, కుంకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్లచెరువు డిసెంబర్ 08 ప్రభాతవార్త* స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీసేవ ఉత్సవం, హారతులు, పంచామృతాభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అమలోద్భవి మాత పండుగ



*చండూరురూరల్,08,డిసెంబర్,ప్రభాతవార్త:* చండూరు మున్సిపాలిటీలోని నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అమాలోద్భవి మాత పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. నవండర్ 29వ తేదీ నుండి డిసెంబంర్ 8వ తేదీవరకు నిర్వహించిన నవదినములలో భాగంగా విద్యార్థులకు ఆటలు, పాటలునృత్యాలు, తదిర పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు నేర్చుకోవాలని ,క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈసంవత్సరం విద్యార్థులు పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలు, బేబి రాణి పాల్గొని అమూల్యమైన సందేశాన్ని అందించారు.

## బిసి విద్యార్థి, యువజనుల పోరు యాత్ర



*నకిరేకల్,08, డిసెంబర్,ప్రభాతవార్త:* బిసి విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, బిసిగురుకులాలకు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని, మేమెంతో మాకు అంతవాటా కావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. పాలమూరునుండి పట్నంవరకు 33 జిల్లాలు, 80 నియోజకవర్గాలలో కొనసాగుతున్న బిసి విద్యార్థి, యువజనుల పోరు యాత్రలో భాగంగా 6వ రోజు గురువారం ఉమ్మడి నల్లగొ ండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరుయా త్ర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గోగికార్ పరమేష్, విద్యార్థి సంఘంనాయకులు నాతి మహేష్‌గౌడ్, రాష్ట్ర విద్యార్థి వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్వు వెంకన్న, కుల్కచెర్వు శ్రీనివాస్, విక్రమ్, మహిళ సంఘం నాయకురాలు ముని మంజరి, వివిద కళాశాలల విద్యార్థులు, పాల్గొన్నారు.

## డ్యామ్‌ను సందర్శకులకు అందుబాటులోకి తెస్తాం



*నాగార్జునసాగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:* మోడల్ డ్యాంను అందుబాటులోకి తెస్తూ పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని ఏఈ సత్యనారాయణ తెలిపారు. గురువారం మోడల్ డ్యాం వద్ద ఉన్న పార్కును పరిశీలించారు. మోడల్ డ్యాం పునరుద్ధరణ పనులను పూర్తి చేసి డ్యాం పార్కును సందర్శకులకు అందుబాటులో తీసుకొస్తున్నాం అన్నారు. నాగార్జునసాగర్ సందర్శన కొరకు వచ్చిన పర్యాటకులు మోడల్ డ్యాంను చూసి ప్రధాన డ్యాం యొక్క నమునాను అర్థం చేసుకుంటారని అన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



*నాగార్జునసాగర్, ప్రభాతవార్త:* నందికొండ 3వ వార్డులో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను పక్పడ్బందీగా చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ శిరీషమోహన్‌నాయక్ అన్నారు. గురువారం వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఈ విషయాన్ని గుప్తంగా ఉంచి వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తారన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# గుజరాత్‌లో బిజెపి విజయంతో బిజెపి శ్రేణుల సంబరాలు

సూర్యాపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వరుసగా ఏడవసారి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడంతో సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం, వాణిజ్య భవన్ సెంటర్ల వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ మరియు జిల్లా నాయకురాలు గార్లపాటి మమత రెడ్డి లు మాట్లాడుతూఈరోజు గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ లో భారతీయ జనతా పార్టీ వరుసగా ఏడవసారి విజయం సాధించడమే కాకుండా ఈ ఎన్నికల్లో 150 కి పైగా ఎమ్మెల్యే సీట్లు సాధించి చరిత్ర సృష్టించింది. ప్రపంచం మెచ్చిన నాయకులలో



మోడీ గారు ఒకరు.. నరేంద్ర మోడీ గారు దేశ ప్రధాని అయ్యాకే ప్రపంచంలో భారతదేశం బలమైన దేశంగా అవతరించింది.. మోడీ గారి నాయకత్వాన్ని దేశ ప్రజలు హర్షిస్తూ బల పరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చే ఎన్నికల్లో కుటుంబ పార్టీని సాగనంపి భారతీయ జనతా పార్టీ కచ్చితంగా అధికారంలోకి రాబోతుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పందిరి రామ్ రెడ్డి, పేర్వాల లక్ష్మణ రావు, పోకల రాములు, జిల్లా నాయకులు సంధ్యాల సైదులు, వల్దాస్ ఉపేందర్, మీరు అక్బర్ , ఉప్పు శ్రీనివాస్, పట్టణ నాయకులు దొసకాయల ఫ్రజీనితి నాయుడు, తోనూకునూరి సంతోష్, జల్లి గణేష్, వెంకన్న యాదవ్,ఆ. రవి నాయక్ మండల నాయకులు బిట్టు నాగరాజు, జంపాల వెంకన్న, చెన్ను రమణారెడ్డి, ఇరుగు సతీష్, మొండికత్తి శివాజీ, బోర రమేష్, మామిడి వెంకన్న, ఉప్పల చారి, బోల్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని పిడిఎస్‌యూ వినతి

దేవరకొండ, డిసెంబర్ 08, ప్రభాతవార్త: మండలంలోని తూర్పు పల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సి) హాస్పిటల్‌కి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో హాస్పిటల్ సిబ్బంది సరితకి వినతిపత్రం అందజేశారు. అనంతరం పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి నూనె సురేష్ మాట్లాడుతూ అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు అనారోగ్య సమయంలో, ప్రసవ సమయంలో ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతూ, ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని అన్నారు, తక్షణమే అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ బదిలీపై వెళ్లడంతో కొత్త మెడికల్ ఆఫీసర్ ని నియమించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో త్రాగునీరు వసతి కల్పించాలని, 8 గంటలు కొనసాగుతున్న వైద్య సేవలు ప్రజలకు 24 గంటలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. లేనియెడల పిడిఎస్ యూ, యువజన



సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారు పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి గౌతం, యువజన సంఘం నాయకులు పులిజాల ప్రేమ్ సాగర్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటయ్య, నూనె గణేష్, మల్లయ్య , రమేష్, శ్రీకాంత్ , శివ, మల్లేష్ , రాకేష్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# కొమురయ్య విగ్రహావిష్కరణ ,సభను విజయవంతం చేయాలి

ఆలేరు టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త: ఆలేరు పట్టణంలో కంస్య కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు,జెల్లీ నర్సింహులు, పెరపు రాములులు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కురుమల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ నెల 11 న రఘునాథపురం రోడ్డు వద్ద జరిగే విగ్రహావిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఏపి ఎంపీ గోరంట్ల మాధవ్ కురుమ, బువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ



ఎగ్గే మల్లేశం కురుమ, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి టీపీసీసీ మెంబర్ బీర్ల అయిలయ్య, క్యామ మల్లేశం తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో కురుమలు పార్టీలకు అతీతంగా భారీ జన సమీకరణతో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, దాడిగే రమేష్, కంతుల శంకర్, భాస్కర్, మల్లెల శ్రీకాంత్,బంద్రు రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరిగిన అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త జిల్లాలో జరిగిన అ క్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. విద్యార్థులకు, వారి సబ్జెక్టు అవసరాల నిమిత్తం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లాలో కొందరి ఉపాధ్యాయుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగపడేటట్టు డీఈవో నిబంధనలకు విరుద్ధంగా ఓరల్ డిప్యుటేషన్లు ఇవ వ్వడం జరిగిందన్నారు. ఈ అక్రమ డిప్యుటేషన్‌లను రద్దు చేయాలని ఎన్నిమార్లు విద్యాశాఖ అధికారికి విన్నవించినా స్ప ందించని కారణంగా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను కాపాడాల్సి న జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడడం సరికాదని, తక్షణం ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్న అన్ని రకాల డిప్యుటేషన్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, సైదులు, రత్నయ్య, ఖుర్షీద్‌మియా, వెంకటేశం, వెంకులు, ఏడుకొండలు, శ్రీనివాసచారి, అరుణ శేఖర్‌రెడ్డి, గణేష్, సరళ, వీరయ్యలతో పాటు పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, ఆయా మండలాల భాద్యులు, ఉపాధ్యాయులు అధి క సంఖ్యలో పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సర్పంచ్ తీగల కరుణాశ్రీ గిరిధర్ రెడ్డి

నూతనకల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



తాము నివసించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో వీధుల వెంట పరిశీలించి అపరిశుభ్రంగా చెత్తాచెదారం ఉన్న వీధులను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల చే శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నివాస గృహం లాగానే వీధులను వీధులలో కూడా చెత్తాచెదారం వేయకుండా ప్రతిరోజు వీధుల వెంట వచ్చే చెత్త ట్రాక్టర్లు వేసి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే వ్యాధుల బారిన పడకుండా ఉంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమల ఐక్యత చాటాలి

## జుకంటి ఉప్పలయ్య

ఆలేరు టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



కురుమల ఐక్యత చాటాలని ఆలేరు కురుమ సంఘం మండల అధ్యక్షులు జుకంటి ఉప్పలయ్య అన్నారు. గురువారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో కురుమ సంఘం వద్ద ఆలేరు పట్టణంలో 11న జరిగే కంస్య దిడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దిడ్డి కొమురయ్య జీవిత చరిత్రను స్ఫూర్తి గా తీసుకోని కురుమలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో కురుమ సంఘం అధ్యక్షులు కుళ్ళ పెద్ద సిద్దులు, పెద్ద కురుమ వస్పరి బాలయ్య, పూజారి కుళ్ళ రాంనర్సయ్య, కుళ్ళ సత్తయ్య, వట్టిపల్లి సిద్ధిరాజు, కుళ్ళ వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్, కుండే బీరయ్య, చిన్నం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

మోతె, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



గ్రామ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇంచార్జి బూర మల్సూర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కార్యకర్తలందరు సైనికుల వలె పని చేసి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుక రావాలని కోరారు. బూత్ లెవల్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఉప్పుల రామచంద్రయ్య, బిజెపి మండల అధ్యక్షులు బానోత్ శ్రీను నాయక్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు కొత్త ధర్మరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొంత వెంకటేశ్వర్లు, నాగం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

**..... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

*నల్లగొండ కలెక్టరేట్,08, డిసెంబర్,(ప్రభాతవార్త):*

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిరంతరంగా ఉంటుందని, అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, కార్యాలయ స్వీప్ అధికారి భవాని ప్రసాద్ అన్నారు.గురువారం నల్లగొండ ఆర్డివో కార్యాలయంలో స్వీప్ కార్యక్రమాలపై ఆయన ఆర్డివో ఇతర అధికారులతో సమీక్షించారు.ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ధరఖాస్తుచేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ద్వారా ఎన్నికల కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.సెక్స్ వర్కర్లు,ట్రాన్స్ జెండర్లు ,దివ్యాంగులు ఓటర్గా నమోదుకు సంబందిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలనిఅన్నారు. తొలుత నల్లగొండ పట్టణంలోని చెన్నకేశవ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ బూత్లను సందర్శించి



బిఎల్ఓల పనితీరును తెలుసుకుని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో జయచంద్రారెడ్డి, డిఈవో భిక్షపతి, డిపిఆర్ఓ శ్రీనివాస్, డిప్యూటి డిఎంహెచ్ఓ వేణుగోపాల్రెడ్డి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి,ఎన్నికల డిటి విజయ్,మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా గ్రామీణాభివృద్ది శాఖ అధికారులు ,పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్లో చేరికలు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలు పార్టీల నుండి నాయకులు టిఆర్ఎస్లో చేరుతున్నారని ఎమ్మెల్యే క ంచర్ల భూపాల్రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మైన ం నాగయ్య, ఉపసర్పంచ్ బొంత రాములు, వార్డు సభ్యులు బొంత అనురాధ శంకర్, కవిత సైదులు, ఉమా అంజయ్య, వరికుప్పల సైదులులతో పాటు 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్లో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా కొన సాగిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, అభివృద్ధిలో దూసుకుపోతున్నందున వివిధ పార్టీల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున టిఆర్ఎస్లో చేరు తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మ ందడి సైదిరెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పల్రెడ్డి రవీందర్రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాశం సంపత్రెడ్డి, ఆలకుంట నాగరత్నం రాజు, బోస్క మల్లేశం, పిన్నపురెడ్డి మధుసూదన్రెడ్డి, దేప వెంకట్రెడ్డి, బకరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గోస బిజెపి భరోసా పోస్టర్ ఆవిష్కరణ

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజుల పాటు కొనసాగే బైక్ ర్యాలీ యాత్ర నేడు ఉదయం పానగల్లోని పచ్చల సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్గౌడ్ తెలిపారు. ఈ బైక్ ర్యాలీ యాత్ర ప్రారంభానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో బైక్ ర్యాలీ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని జూటా మాటలతో నియోజకవర్గ ప్రజలను నయవంచనకు గురి చేశాడని విమర్శించారు. నియోజకవర్గాన్ని గత పాలకులు 15 స ంవత్సరాల నుండి




విస్మరించి అభివృద్ది పనులు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్రెడ్డి, దాసోజు యాదగిరిచారి, దాయం భూపాల్రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వరరావు, పాలకూరి రవి గౌడ్, గుర్రం వెంకటేశ్వర్లు, రావిరాల వెంకట్, శ్రీనివాస్రెడ్డి, పులకరం భిక్షం, రావెళ్ల కాశమ్మ, ఆవుల మధు, చర్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్నాటి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

*నాంపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కొరె శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ప్రాథమిక చికిత్స ఆరోగ్య కేంద్రంలోని వృద్దులు, గర్భిణీలు, రోగులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గాదెపాక రమేష్, త్రివేణి సంఘం సొసైటీ అధ్యక్షుడు ఈద శేఖర్, మాజీ వార్డు సభ్యుడు ఏదుళ్ల రాములు, పూల చక్రి, కోరె జయరాం, నేర్లళ్ల సైదులు, నాంపల్లి శంకర్, మాజీ వార్డు సభ్యులు నీరుడు రాములు, కోరె నరేష్, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠంలో చండీ హోమం

*నాంపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



లోక కళ్యాణార్థం కొరకు జగన్మాత ఆశీస్సులతో ప్రతి పౌర్ణమికి చండీ హోమం చేయు సంకల్పంలో భాగంగా గురువారం మార్గశిర పౌర్ణమి సందర్బంగా స్థానిక శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం నందు మోత్కూరి నవీన్శర్మ సమక్షంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్రెడ్డి దంపతులు చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, అమ్మవారి ఆశీస్సులతో ఈ చండీ యాగం ప్రతి నెల నిర్వహిస్తామని, ప్రతి నెలా చండీ హోమం దిగ్విజయంగా జరగడానికి మూల కారకులైన నవీన్శర్మ, చండీసేన సభ్యులు, యాగ సభ్యులకు, భక్త జనానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల ప్రభాకర్రెడ్డి దంపతులు, చండీ హోమ సభ్యులు, చండీసేన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*శాలిగౌరారం, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన కుక్కడపు లింగయ్యకు రూ. 51 వేలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదవాడికి సిఎం రిలీఫ్ ఫండ్ వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చంద్రకళ దశరథ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బైరు రాజుగౌడ్, ఉపసర్పంచ్ పోతుగంటి భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ కారింగుల పాండు, పిఏసిఎస్ డైరెక్టర్ అక్కనపల్లి లింగయ్య, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు బొడ్డు విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

**....పోనుగోటి శ్రీనివాస్రావు**

*నకిరేకల్,08,డిసెంబర్,(ప్రభాతవార్త):*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువుకట్టకు పన్నాల గూడెంలో గల శ్రీశ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం నాడు పొనుగోటి శ్రీనివాస్ రావు ధర్మపత్ని లక్ష్మీల కుమారుడు కీర్తిశేషులు పొనుగోటి విన్ను పుట్టిన రోజు సందర ్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వ హించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి వెంకటేశ్వర్రావు, అన్నమనేని మధుసూదన్రావు, ఆలయ చైర్మన్ రఘునందన్రెడ్డి, నారి రామ చంద్రాసవ్య, ఆరాల వెంకన్నస్వామి,విశాఖస్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, గోపిశెట్టి గిరిస్వామి, నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మినారాయణ గౌడ్ స్వామి, దయాకర్ స్వామి,కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



గుజరాత్ ఎన్నికల్లో బిజెపి ఏడవసారి ఘన విజయం సాధించడం పట్ల గురువారం బిజెపి పట్టణ నాయకులు స్థానిక గడియారం సెంటర్లో సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచుకుంటు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో బిజెపి వరుసగా 7వ సారి విజయం సాధించి రికార్డు సృష్టించిందన్నారు. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలే విజయాలు తెచ్చి పెడుతున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు అంగీకరించడం జరిగిందని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. భవిష్యత్లో దేశంలో జరిగే ఎన్నికల్లో బిజెపిదే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల రాజశేఖర్రెడ్డి, దాయం భూపాల్రెడ్డి, పాలకూరి రవిగౌడ్, పైతరాజు సిద్దు, మొరిశెట్టి నాగేశ్వరరావు, ఆవుల మధు, చర్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మరియామాత ఉత్సవాలు

**పాల్గొన్న పిల్లి రామరాజు యాదవ్**

*నల్లగొండ టౌన్, 08,డిసెంబర్, (ప్రభాతవార్త):*

నల్లగొండ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గిరి మాత గుట్ట తిరునాళ్ల ఉత్సవాలు చర్చిలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లగొండ తెరాస పట్టణ అధ్యక్షుడు , ఆర్కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వవార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై ఉత్సవాలలో పాల్గొన్నారు.

## మినీ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

*కోదాడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

మినీ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ మినీ లారీ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఎమ్మెల్యేను కలిసి సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. నూతన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అసోసియేషన్‌కు అన్ని వేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కాగా మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా షేక్ ఖాజా మొహినుద్దీన్, ఉపాధ్యక్షులుగా మందడపు శేషు, కార్యదర్శిగా ఎండి ఖాజామొహినుద్దీన్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు ఖాజా మాట్లాడుతూ కోదాడ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ 1998 సంవత్సరంలో స్థాపించి నేటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషు, రఫీ, వీరబాబు, షఫీ, పలువురు లారీ ఓనర్స్, డ్రైవర్స్ పాల్గొన్నారు.




## బిజెపి విజయోత్సవ సంబరాలు

*కోదాడ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో గుజరాత్‌లో బిజెపి విజయం సాధించడం పట్ల సంబరాలు నిర్వహించారు. సీ ్వట్లు పంచుకుంటు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో బిజెపి వరుసగా 7వ సారి విజయం సాధించి రికార్డు సృష్టించిందన్నారు. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలే విజయాలు తెచ్చి పెడుతున్నాయన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కనగాల వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు అంగీకరించడం జరిగిందని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. భవిష్యత్‌లో దేశంలో జరిగే ఎన్నికల్లో బిజెపిదే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, చలిగంటి ప్రమీల, చల్లా వెంకటకృష్ణ, ఉప్పతల వినయ్‌కుమార్, గట్ల మహేశ్వరి, వంగాల పిచ్చయ్య, సయ్యద్ మతీన్ హుస్సేన్, మునగాల శ్రీనివాస్, యరగాని రాధాకృష్ణ, రామకోటి పవన్‌కుమార్, వెలివోలు చిట్టయ్య, శిరీష లత, ఖాజాబీ, ఆలేటి సత్యవతి, ఆమని, రమాదేవి, శాంతి, సఖి, షఫియా తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్ మంజూరు

*కోదాడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

క్రిస్టియన్ల మద్దతు ఎల్లప్పుడూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కే ఉంటుందని కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి యేసయ్య అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోదాడ క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్ లేకపోవడం వలన వేడుకలు, ప్రార్ధన కూడికలు ఏర్పాటు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమ్యూనిటీ హాల్ లేక క్రైస్తవులు చర్చిలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందన్నారు. క్రైస్తవుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ క్రిస్మస్ సందర్భంగా కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయించారన్నారు. కోఆప్షన్ సభ్యులుగా తనకు అవకాశం వచ్చి క్రైస్తవుల పక్షపాతిగా బొల్లం మల్లయ్యయాదవ్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. గతంలో ఎందరో ఎమ్మెల్యేలు ఉన్నా ఏ ఒక్క ఎమ్మెల్యే క్రైస్తవులను పట్టించుకోలేదన్నారు. మల్లయ్యయాదవ్ గెలిచిన తరువాత క్రైస్తవులకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే క్రైస్తవులకు సమాధుల స్థలం కూడా ఇస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా పేదలకు దుస్తులు, విందులు ఏర్పాట్లు చేసి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. యేసయ్య, రెవ. శ్రవణ్‌కుమార్, లూకాకుమార్, అబ్రహాం, జోసెఫ్, పౌల్‌చారి, డేవిడ్‌రాజు, చిలుకూరు రమేష్, ఆమోస్ జగ్గునాయక్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

*మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు చిల్లంచర్ల రఘునాథం జ్ఞాపకార్ధం వారి కుమారులు ఏర్పాటు చేయనున్న విగ్రహాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల నుండి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని గ్రామశాఖల నుండి కార్యకర్తలు పాల్గొనాలన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యలకా వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సత్యనారాయణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు, వీరయ్య పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అభినందనీయం

*కోదాడ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



జన్మదినం సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటడం అభినందనీయమని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపాల్ మునీర్ అన్నారు. గురువారం పట్టణంలోని స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్ధి మాతంగి గగన్ తేజ్ తన పుట్టిన రోజు సందర్భంగా వినూత్నంగా పాఠశాలలో మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన సందర్భంగా అభినందిస్తూ ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ తమ పుట్టిన రోజు సందర్భంగా వృధా ఖర్చులు పెడతారని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. బాల్యం నుండే పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని గగన్ తేజ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు నోచుకోని 2వ వార్డు

*మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలోని రెండవ వార్డు సిసి రోడ్డుకు నోచుకోవడం లేదని గ్రామస్తులు రణబోతు సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేసేందుకు గ్రామానికి వచ్చిన సందర్భంగా సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సమావేశం దృష్టికి తీసుకురాగా స్పందించారన్నారు. ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేసినా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో సర్పంచ్ దృష్టిసారించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్డు మంజూరు అయినప్పటికీ స్వంత ఖర్చులతో తాము ముందస్తుగా పనులు చేపట్టామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన సర్పంచ్ వెనకడుగు వేయడంతో గ్రామాభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయన్నారు. తక్షణమే 2వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

## బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి శ్రవణ్

*కోదాడ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి శ్రవణ్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి పిల్లుట్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించినందుకు భాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అభివృద్ధి పథకాలే బిజెపిని గెలిపించాయి

*నడిగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి పథకాలే తిరిగి ఎన్నికల్లో గెలిపించాయని అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. గురువారం ప్రకటించిన ఎని ్నకల ఫలితాల్లో మెజార్టీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుందన్నారు. దేశంలో బిజెపికి తిరుగులేదన్నారు. బిజెపి ప్రభంజనం వీస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు కూడా గ్రామాల్లో అర్హులందరికీ చేరుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బిజెపి పూర్తి స్థాయిలో బలపడిందన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న దుకాణదారుడికి జరిమానా



*కోదాడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

కోదాడ పురపాలక సంఘ పరిధిలో గురువారం కూరగాయల మార్కెట్ వెనుక గల బాబూలాల్ దుకాణంలో ప్లాస్టిక్ నిషేధంపై ఆకస్మిక తనిఖీ చేయగా 100 కెజిలకు పైగా నిషేధిత ప్లాస్టిక్‌ను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి షాపు యజమానికి రూ. 20 వేల అపరాధ రుసుమును విధించారు. ఈ సందర్భంగా కమీషరర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం విధించబడిందని, ప్రజలందరూ ప్లాస్టిక్‌ను వాడకూడదని తెలియజేశారు. నిషేధిత ప్లాస్టిక్‌ను అమ్మినా, వినియోగించినా అపరాధ రుసుములు విధించడమే కాకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## సైన్స్ ఫేర్‌లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులు

*నడిగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ బుధవారం ముగిసింది. నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందినట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. సైన్స్ ఫెయిర్ ముగింపు సమావేశంలో డీఈవో అశోక్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతిని అందుకున్నారు.

## బోదరహిత సమాజానికై కృషి చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

బోదకాలు వ్యాధి రాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బోదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గురువారం బోదకాలు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు డీఈసీ, ఆలె ్బండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. బోదకాలుకు పుండ్లు పడకుండా శుభ్రంగా ఎలా ఉంచుకోవాలో తెలియజేశారు. బోద వ్యాధిగ్రస్తులకు బక్కెట్లు, మగ్గులు, టవల్స్, సోపులు పంపిణీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. సెప్టిక్ ట్యాంకు గొట్టాలలో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున పైభాగాన జాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, అంజయ్య, విజయ్‌కుమార్, కళావతి, మహేష్, శైలజ, శ్రీదేవి, రత్నమేరి, జ్యోతి, మంజుల, రాధ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం

కోదాడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

లక్ష్మీపురం స్టేజి వద్ద రోడ్డుపై చెట్టు కింద నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు నాగు, మల్లేశ్వరి వృద్ధ దంపతులకు కాళ్ల విరిగి ఆకలి, చలితో బాధపడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. నా అన్నవాళ్లు ఎవరూ లేక 20 ఏళ్ల క్రితం బయ్యారం నుండి కొడుకు, బిడ్డలు వెళ్లగొట్టగా బతుకుదెరువు కోసం లక్ష్మీపురం స్టేజి వద్ద చెట్టు కింద తలదాచుకుంటున్నారు. భార్యకు కొంత కాలం క్రితం రెండు కాళ్లు విరిగిపోయి లేవలేని పరిస్థితిలో ఉండగా భర్త మిల్లులో పనిచేసుకుంటూ ఆమె ఆలనా పాలనా చూసుకునేవాడు. గత మూడు రోజుల క్రితం తెల్లవారుజామున బక్కెట్‌తో నీళ్లు తెస్తుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో కాలు విరిగి గాయపడ్డాడు. ఇద్దరు చెట్టు కింద కదలలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న బిజెపి నాయకురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వృద్ధ



దంపతులను ముకుందాపురంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో చేర్పించే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, చల్లా వెంకటకృష్ణ, అంజనీ ఫౌండేషన్ నిర్వాహకులు కంచుకొమ్ముల శంకర్, దుగ్గి వెంకటేష్, బుర్రా నవీన్, ఉప్పతల వినయ్, రౌతు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుడి మృతికి సిఐటియు నాయకుల నివాళి



మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుడు జిల్లా వెంకయ్య మృతి పట్ల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, నాయకులు గురువారం సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు. భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర ్భంగా కుటుంబ సభ్యులను ఎ ్రామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్ ్స సౌకర్యం కల్పించని కారణంగా మండల జనరల్ బాడీ నిధుల నుండి వెంకయ్యకు రూ. 2 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మండలంలో ఉన్న గ్రామపంచాయితీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు గురవమ్మ, రాజేష్, రేణుక, వెంకటేశ్వర్లు, నాగార్జున, కెవిఆర్, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సరోజనమ్మ మృతి పార్టీకి తీరనిలోటు



మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఆరె సరోజినమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం ్గ్రామంలో సరోజినమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఆరె పాపిరెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తూ గ్రామంలో విశేష సేవలందించారన్నారు. అమరుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, బట్టు నాగయ్య, మామిడి గోపయ్య, మోహన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన మీట్ ది సైంటిస్ట్ సెమినార్

భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా మీట్ ది సైంటిస్ట్ సెమినార్ విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం అభివృద్ధి చెందడానికి విజ్ఞానశాస్త్రం పాత్ర ఎంతో ముఖ్యమైందని, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే సైన్స్ పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు సైన్స్ సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మీట్ ది సైంటిస్ట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఐసిటి సీనియర్ సైంటిస్ట్ కె.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సైన్స్ మీద విద్యార్థులు చేసే పరిశోధనలపై దేశ భవిష్యత్ ఆధారపడుతుందని, కాబట్టి విద్యార్థులు సైన్స్‌పై పరిశోధన చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఐఐసిటి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రామానుజన్ నారాయణ మాట్లాడుతూ సైన్స్ అంటే పరిశీలన అని, పరిశీలన పరిశోధనకు దారితీస్తుందన్నారు. కాబట్టి విద్యార్థులు మొదటి పరిశీలన శక్తిని పెంపొందించుకోవాలన్నారు. విస్తృత పరిధిలో విభిన్నంగా ఆలోచిస్తే నూతన ఆవిష్కరణలు చేయవచ్చని అన్నారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ సహదేవ్‌లు, సెమినార్ సమన్వయకర్త ఎస్.సతీష్‌కుమార్, జూడి నెంబర్ పురుశోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండవరోజు సైన్స్‌ఫేర్ కార్యక్రమంలో 36 పాఠశాలలకు చెందిన 4340 మంది విద్యార్థులు సందర్శించారు.

## ఖోఖో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త :

.ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో జూనియర్ బాల బాలికలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్రీడా దుస్తుల పంపిణీ గురువారం నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులకు దుస్తుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 11 వరకు బోయినపల్లి సికింద్రాబాద్‌లో జరిగే 41వ జూనియర్ రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్‌లో వీరు పాల్ ్ంటారని ఇందులో పాల్గొని జిల్లాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి ధనుంజయులు మాట్లాడుతూ ఈ నెల 2న ఇండోర్ స్టేడియంలో ఈ టీంను ఎంపిక చేశామని, ఆసక్తిగల 18 సంవత్సరాల లోపు బాలబాలికలు 300 మంది పాల్గొనగా 18 మంది



బాలురు, 18 మంది బాలికలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి జిల్లా అధ్యక్షులు నాతి కృష్ణమూర్తి, పి.రమేష్‌రెడ్డి, పి.అంజనేయులు, కురిమిల్ల ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, పి.రమేష్‌రెడ్డి, పి.అంజనేయులు, సుధాకర్, పి.శ్రీశైలం, ఎన్.నాగేశ్వర్‌రావు, అనాజిపురం సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపిటిసి గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, పోసగాని కృష్ణమూర్తి గౌడ్, డి.ప్రవీణ్‌కుమార్, మురళి, జయ తదితరులు పాల్గొన్నారు.

## జలీల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జలీల్ కుటుంబం మానసిక ఒత్తిళ్లకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. నాయకులు యలకా నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సామేల్, మట్టయ్య, గోపి, మల్సూరు, హరిబాబు, నాగేశ్వరరావు, పాలపాటి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



కోదాడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా విద్యార్థినిలకు రా ష్ట్రీయ స్వయం సేవక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నైజాం విముక్త పరిపాలనలో తెలంగాణలో ఎదుర్కొన్న గడ్డు పరిస్థితుల గురించి ప్రస్తుత సమాజానికి అవసరమైన జీవన విధానాన్ని, మెలగవలసిన నడవడికను గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రతినిధులు యాదా వేణుగోపాల్‌రావు, ఎన్‌సి రంగాచార్యులు, మందవ ప్రసన్నకుమార్, మనోజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 22 మూగజీవాలు మృతి

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

బహార్‌పేటలోని అల్లం యాదగిరి యాదవ్‌కు చెందిన మేకల మందపై 15 నుండి 20 కుక్కలు దాడి చేయడంతో 12 మేకలు చనిపోయే స్థితిలో ఉండడంతో సంఘటనా స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిప్ ఫ్లోర్ లీడర్ పోత్నక్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పరిశీలించారు. బాధిత అల్లం యాదగిరిని ప్రభుత్వం ఆదుకోవాలని, పట్టణంలో కుక్కల బెడదను తొలగించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులలో వందలాది కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని అదే విధంగా వేలాది కోతులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, పందుల వల్ల కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కుక్కల దాడిలో 15 మేకలు మృత్యువాతపడడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే కుటుంబాన్ని ఆదుకొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని పేర్కొన్నారు.



చట్టానికి లోబడి పట్టణంలో కుక్కలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, 19వ వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, రాసాల రాములు యాదవ్, పూదరి గణేష్, మల్లేష్, రాసాల కృష్ణ, శివ, నాకోటి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులుగా కుతాడి

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

తెలంగాణ ఎరుకల సంఘం(కుర్రు) యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటి అధ్యక్షులుగా కుతాడి సురేష్ తిరిగి ఎన్నికయ్యారు. తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు ఆదేశాల మేరకు జిల్లా కమిటి సమావేశం కుతాడి సురేష్ అధ్యక్షతన స్థానిక టిఎన్‌జిఒ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెలుగు శంకర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల ప్రజలను రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా, ఆర్థికపరంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ ఎరుకల ఆత్మగౌరవ భవనానికి 1.5 ఎకరాల భూమి రూ.5 కోట్లు భవనం కోసం కేటాయించడం జరిగిందన్నారు. ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలోని పోచంపల్లి మండలం, పిల్లాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ జాతర ప్రభుత్వంతో



చేవడుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంగడి నాగరాజు, రాష్ట్ర సీనియర్ నాయకులు ఉందాడి సత్యనారాయణ, కోనేటి దర్శన్, ఉందాడి కృష్ణ, కోనేటి నర్సింహ, కుతాడి అఖిల్, రామనర్సయ్య, మానుపాటి పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటి ఎన్నిక...

తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా కుతాడి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుతాడి యాదగిరి, ఎర్కల యూత్ అధ్యక్షులుగా కుతాడి అంజన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కావడి ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.

## చోరీలకు పాల్పడుతున్న నింధితుని అరెస్టు

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్న నింధితులను పట్టుకున్నట్లు పట్టణ సిఐ బి.సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన నింధితుల వివరాల వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా మదురవాడలోని సేవనగర్ కాలనీకి చెందిన బండు గోవిందు, రంగారెడ్డి జిల్లా చేవెల్లలోని సిబిఐ కాలనీకి చెందిన అల్లూరి చిన్న ఇద్దరూ స్నేహితులు. గోవిందు చిన్నతనం నుండే ఇంట్లో నుండి పారిపోయి చెడు వ్యసనాలకు అలవాటుపడ్డాడు. గతంలో కొన్ని కేసుల్లో పలు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదై జైలుకు వెళ్లాడు. జైలు నుండి వచ్చిన తర్వాత చెడు అలవాట్లు మానలేక, డబ్బులులేక మళ్లీ దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించి, జల్సాలు చేయడం కోసం నేరాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 5న పట్టణంలోని కిసాన్‌నగర్‌లో నివాసం ఉంటున్న కైరంకొండ చంద్రకాంత్ తన కుటుంబసభ్యులతో యాదగిరిగుట్ట బందువుల ఇండ్లకు వెళ్లాడు. ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమణించిన నింధితుడు తాళం పగులగొట్టి ఇంటిలోకి చొరబడి బీరువా తాళం పగలగొట్టి 5.5 తులాల బంగారు నక్లెస్, బంగారు కమ్మలు, బంగారు గొలుసు, 15 తులాల పట్టగొలుసులను అపహరించుకుపోయాడు. పక్కఇంటివారు తలుపులు తీసి ఉండడాన్ని గమణించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఇంట్లోకి వచ్చి బీరువాలో నగలు, పట్టగొలుసులు ఏకపోవడంతో చోరీ జరిగిందని బావించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 7న సికింద్రాబాద్ పరిధిలోని రైట్ ఫెయిల్ బస్టాప్ వద్ద నింధుతులు బండి గోవింద్, అల్లూరి




చిన్నలు అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. నింధితులు బంగారు ఆబరణాలను హైదరాబాద్‌లోని తెలుగు రాజేందర్, నాగోలుకు చెందిన దుగ్గరి గిరిధర్, నల్లగొండ జిల్లా పెద్దగూడెం మండలంకు చెందిన కడవల్లి శ్రీనివాస్ వద్ద కుదువపెట్టి నగదును తీసుకున్నారు. నిందుతుల నుండి రూ.లక్ష 70 వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. కేసును చేదించిన సిఐ, ఎస్సై సిబ్బందిని రాచకొండ కమీషనరేట్ సిపి మహేష్ భగవత్, డిసిపి కె.నారాయణరెడ్డిలు అభినందించారు. ఈ సమావేశంలో డిటెక్టీవ్ ఎస్సై బి.వెంకటయ్య, కానిస్టేబుళ్ల మహేష్, కొండారెడ్డి, రమేష్‌లు పాల్గొన్నారు.

## బిజెపి సంబురాలు

బీబీనగర్, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

గుజరాత్‌లో 7వ సారి బిజెపి అఖండ విజయం సాధించడంతో బీబీనగర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచ కాల్చి, మిటాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు పొటెల్లో శ్యామ్‌గౌడ్, వెంకటేశ్, స్వామిగౌడ్, బిజెపి ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు రాజేందర్, రాజు, సోమారపు శంకర్, కడెం సాయిలు, సామల ప్రవీణ్‌రెడ్డి, సంతోష్, సత్తిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## భూమి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలి

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :



బస్వపురం ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన బిఎన్ తిమ్మాపూర్ నిర్వాసితులకు వెంటనే వారి డిమాండ్‌లను అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు బాసాని మహేందర్ పేర్కొన్నారు. బస్వపురం ప్రాజెక్టులో భూమి కోల్పోయిన వారు నిర్వహిస్తున్న ధర్నాలో ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన 1746 ఎకరాలకుగాను 600 ఎకరాలు డబ్బులు చెల్లించి 1146 ఎకరాలకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని, మొదటి భూ సర్వే చేసినప్పుడు ఏ అవార్డు ఇచ్చారో ఆ అవార్డును రద్దు చేసి ప్రస్తుత భూమి ధరను బట్టి అవార్డు ఇవ్వాలని, ప్రస్తుతం గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ వ్యక్తి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు మరియు ఇండ్లకు పరిహారం ఒకేసారి ఇవ్వాలని, ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారికి బేషరతుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా మహిళా కన్వీనర్ వసునాది సంతోష, కొమ్ము సరిత, అసెంబ్లీ ఇంచార్జ్ బండారు రవివర్ధన్, ఉపాధ్యక్షులు గుండు కృష్ణాగౌడ్, ప్రధాన కార్యదర్శి క్యాసాని నవీన్ యాదవ్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, కొమ్ము ప్రకాష్, సిలివేరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్గాకు విరాళం

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖాజిమహల్ల అజ్రత్ జమాలే బహార్ దర్గాకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి రూ.25 వేలు, ఉర్సు ఉత్సవ కమిటికి మైనార్టీ సెల్ పిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవి కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తీ చేతులమీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి.మజార్, ఆబీద్, తాహెర్, సలావుద్దిన్, తాడూరి నర్సింహ, సిద్దిక్, మజీద్, అమీర్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధిరానగర్‌లో మారమ్మగుడి పునఃనిర్మాణం

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో గత ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న మారమ్మగుడి పునఃనిర్మాణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మారమ్మ గుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ బస్తీ పెద్దమేతర్ బండారు లోకేశ్వర్, కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, మారమ్మ గుడి నిర్మాణదాత బర్రె సుదర్శన్, కర్నాల పోచయ్య, ఐటుకల నర్సయ్య, చక్రపాణి, పెంబర్తి సీతయ్య, బర్రె యాదగిరి, దర్గాయి నర్సింగ్‌రావు, బిచ్చాల స్వామి, గాయపాక స్వామి, బిచ్చాల సురేందర్, గుడెంకి లక్ష్మీనర్సు, సుర్వంగి సుభాష్, బండారు శివశంకర్, కర్నాల రమేష్, గోపె బాబు, దర్గాయి గణేష్, దండు నరేష్, దర్గాయి దేవేందర్, బర్రె ప్రభాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జడల ఆనంద్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీచైర్మన్

భువనగిరి, డిసెంబర్ 08 (ప్రభాతవార్త) :



మాజి సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు జడల ఆనంద్‌గౌడ్ మృతిచెందగా అతని కుటుంబసభ్యులు గురువారం జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామిలు సందర్శించి తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాట కుమార్, బిజెపి మైనార్టీసెల్ రాష్ట్ర నాయకులు మహామూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాన్ని సందర్శించిన హోంమంత్రి

**భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ధర్గా అజరత్ జమాతే బాహర్ ఉర్సు ఉత్సవాలను రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మసిఉల్లాఖాన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అఫ్జల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహబూద్ అలీ మాట్లాడుతూ దాదాపు 531 సంవత్సరాల జమాలె బాహర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం సంతోషంగా ఉందని తమ జన్మ దన్యమైందని తెలిపారు. అలాగే కెసిఆర్, కెటిఆర్ చల్లగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ మాట్లాడుతూ అతిప్రాచీనమైన జమాలె బాహర్ ధర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ధర్గాను సందర్శించి భక్తుల సౌకర్యార్ధం బౌండ్రివాల్ నిర్మాణం, కబ్జాలో ఉన్న నిజాం కాలంనాటి బావిని, ధర్గాను సుందరంగా తీర్చిదిద్దుతామని, ధర్గా అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామి ఇచ్చారు. అలాగే జిల్లాలో ఆక్రమణకు గురైన వక్ ఫ్‌బోర్డు ఆస్తులను సర్వే నిర్వహించి స్వాదీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ పంగారెక్క స్వామి,



ఎండి.ముజిబ్, ఖజా అజీముద్దిన్, దర్గా మాతవల్లి సిరాజ్ సిద్దక్, సాబేర్ అలీ, సదర్, ఖాద్రి, విషత్, ఫాజిల్, ఎండి.ఇంతియాజ్, ఎండి.ఖాజాం, ఎండి.ఇస్తియాక్, ఎండి.అమీరుద్దిన్, ఎండి.జలీల్, పప్పు, ఆమెర్, ఇర్ఫాన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**



మండలంలోని తుక్కాపురం గ్రామంలో భువనగిరి మండల పరిషత్ నిధుల నుండి ఎంపిపి నరాల నిర్మల వెంకటేశ్ రూ.3 లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నోముల పద్మ మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి రాసాల మల్లేశం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజి సర్పంచ్ పుట్ట వీరేష్ యాదవ్, మాజి ఎంపిటిసి నల్లమాస సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు జనగాం నరేష్, పాల క్రాంతి గౌడ్, పొట్ట సైదులు, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ ్యక్షులు రాసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్‌కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాడదాం

**భువనగిరి, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్దరించాని లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాడుదామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చేత వెట్టిచారికి చేయించడం కోసమే కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని రాష్ట్ర కార్యదర్శి భూపాల్ విలేకర్ల సమక్ష్యంలో ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా కల్లూరి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోశాదికారిగా దోనూరి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దాసరి పాండు, ఎండి.పాష, కూరెళ్ల





రాములు, చిలువేరు రమాకుమారి, గొరిగె సోములు, సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, సుబ్బూరు సత్యనారాయణ, బోడ బాగ్య, గడ్డం ఈశ్వర్, మాయ కృష్ణలతో పాటు 36 మంది నూతన జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సంఘాల పనితీరు బేష్

**బీబీనగర్, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**



గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల పనితీరు చాలాబాగుందని ఎస్ఆర్ఎల్ఎం ప్రతినిధుల బృందం కితాబిచ్చారు. మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో ఎన్ఆర్‌డిపిఆర్ ఆద్వర్యంలో అరుణాచర్ ప్రదేశ్, బీహార్, మద్యప్రదేశ్, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రధేశ్ రాష్ట్రాల ఎస్ఆర్ఎల్ఎం ప్రతినిధుల బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో నేరుగా వారు మాట్లాడారు. మహిళా సంఘాల పనితీరు, సభ్యులు నిర్వహించే తీరును అడిగి వారు నడిపిస్తున్న సంఘాల పనితీరును వివరంగా అడిగి తెలుసుకున్నారు. కిచన్ గార్డెన్, ఫుడ్ ప్రాసెసింగ్ యునిట్లు, రూరల్ ఎంటర్‌ప్రైజెస్, అదేవిదంగా గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో స్మశానవాటిక, నర్సరీల ఏర్పాటును పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరుణ, టీం లీడర్ అనీల్, డిపిఎం శ్రీనివాస్, ఏపిఎం మల్లేశ్, శ్రీను, బాల్‌రాజు, మాధవి, మల్లేశ్, నర్మద, శ్రీలత, మహిళా సంఘాల సభ్యులు జయమ్మ, జంగమ్మ, కవిత, కిష్టమ్మ, మల్లేశ్వరీ, సంపూర్ణ, అండాలు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న పండుగలు

**అడ్డగూడూర్, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

ఆదునిక యుగంలో మానవులు పట్టణ సోకులకు పోతూ సాంస్కృతి, సాంప్రదాయాలను రోజు రోజుకు మర్చిపోతున్నారు. హిందూ పురాణాల్లో ప్రతీ దినానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కోరల పున్నమి రోజు ఆవిరి కుడుములు చేసి నోటితో కొరికి కుక్కలకు వేయడం కొన్ని ప్రాంతాల్లో ఆనవాయితీ. శునకం కాళబైరవుడి వాహనంగా చొప్పబడుతుంది కాబట్టి ఇలా చేయడం వల్ల ఆ స్వామి అనుగ్రహం కూడా లబిస్తుందని చెబుతారు. యముడికి భక్తితో చేసే కుడుముల పండుగే కోరల పౌర్ణమి, యమధర్మరాజు తమ కోరలు తెరుచుకుని ఉంటాడని కార్తీక పౌర్ణమి నుండి మార్గశిర పౌర్ణమి వరకు యముని ఆగ్రహం చవిచూడకుండా కుడుములు చేసి ప్రసన్నం చేసుకుంటారు. లలితాదేవి జయంతి కూడా ఈ రోజే కావడం విశేషం. యమదర్మరాజును పూజించడం వల్ల శాంతించి అనుగ్రహిస్తాడని భక్తుల ప్రగాడ నమ్మకం. కోరల పౌర్ణమి రోజు రాత్రి గ్రామాల్లో మహిళలు యమకింకరుల బొమ్మలతో కూడిన ముగ్గులు వేస్తారు. యముడు వచ్చి చూస్తాడని వీళ్ల నమ్మకం.

# సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**గుండాల, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

గుండాల మండలం సుద్దాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామ స్థానికులు ఏకగ్రీవంగా తీర్మాణించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్ధం కొత్త మండలాలను ఏర్పాటు చేస్తుందని ఇందులో భాగంగా సుద్దాల గ్రామాన్ని ఏర్పాటు చేస్తే సుద్దాలకు సమీపంలోని అనంతారం, వెల్మజాల, బ్రాహ్మణపల్లి, పారుపల్లి, పల్లెపాడు, తేర్యాల తదితర గ్రామాల ప్రజలకు పరిపాలన పరంగా ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు గూడ మదుసూదన్



గౌడ్, దంతూరి మల్లయ్య, బద్దుల శ్రీనివాస్, కడకంటి సత్యనారాయణ, జంపాల సోమన్న, నాయిని కృష్ణారెడ్డి, బత్తిని రాజు, కాలం ప్రతాప్‌రెడ్డి, అండెం వెంకట్‌రెడ్డి, మబ్బు ఉమేష్, యామగాని రజినీకాంత్, ఎర్ర సీమన్, గడ్డమీది దశరథ, నర్సయ్య, అబ్బాస్, ఎర్ర సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తలసానిని కలిసిన గొర్రెల, మేకల సంఘం నాయకులు

**బీబీనగర్, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**



రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జిల్లా యాదవసంఘం అధ్యక్షులు గుండెబోయిన అయోద్యా యాదవ్, బీబీనగర్ మండల గొర్రెల, మేకల సంఘం అధ్యక్షులు సోంరమేష్ కురుమలు గురువారం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణి లబ్దిదారులకు నగదు బదిలీ రూపంలో అందజేయాలని కోరినట్లు వారు తెలిపారు.

# కస్తూరిబా పాఠశాలలో మౌళిక వసతులు

**వలిగొండ, డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

మండలంలోని లోతుకుంట గ్రామంలోగల కస్తురిబా గాంధి బాలికల ఆశ్రమ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బీబీనగర్ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన మేరకు పాఠశాలలను సందర్శించి మౌళిక వసతుల ఏర్పాటుకై సందర్శించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో 250 మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని ప్రస్తుతం తనవంతు సహకారంగా చలినుండి రక్షించుకోవడం కోసం బ్లాంకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యాబ్యాసం సక్రమంగానే ఉందని, పాఠశాలలో మౌళిక వసతులు లేవని అందుకోసం దాతలు ఎమ్మెల్యే, కలెక్టర్ల సహకారంతో బోర్డు, డ్రయర్‌డెస్క్, యోగా మ్యాట్స్, నోట్ పుస్తకాలు, స్కూల్ యునిఫామ్, షూ సమకూరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కల్పన, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, ఎక్కాల దేవిశ్రీనివాస్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ గుజరాత్‌లో జరిగిన ఎన్నికల్లో అఖండ భారీ మెజార్టీ సాధించినందున మిర్యాలగూడశాఖ తరుపున స్థానిక బస్టాండ్ వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సబ్‌కాసాత్‌సబ్‌కా వికాస్ సబ్ కా విశ్వాస్‌తో దేశ ప్రజలందరికి అంత్యోదయ ఫలాలను అందించడం ద్వారానే నేడు గుజరాజ్ ప్రజలు 7వ సారి విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడే రోజు వచ్చిందని, ఇకనైనా తెలంగాణ ప్రజలు మేల్కొని ఈ కుటుంబ,



దుష్టపాలనకు విముక్తి పలకాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రభారీ లచ్చిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, సీతారాంరెడ్డి, కొండేటి సరిత, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, తుమ్మలపల్లి హన్మంతెడ్డి, పరంగి శ్యామ్, వేణు, బంటు గిరి, శేఖర్, బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయ సింహారెడ్డిని సన్మానించిన మండల నాయకులు

*అడవిదేవులపల్లి, 08,డిసెంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల నియమితులైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డిని గురువారం మండల నాయకులు ఘనంగా సన్మానించారు. డిసియంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపుడి నారాయణరెడ్డి, అడవిదేవులపల్లి మండల ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్, గ్రామసర్పంచ్ కొత్త మర్రెడ్డి మిర్యాగూడలోని వారి నివాసంలో విజయసింహారెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలుతినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,



బండి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు బాబుజాని, గుండా సీతారామయ్య, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విజయదుర్గ ఆలయంలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 08 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీ విజయదుర్గ ఆలయంలో మల్లేశ్వర రమా సమేత సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రెండవ రోజు గురువారం ప్రత్యేక హోమాలు, అభిషేకాలు చేశారు. మల్లేశ్వర విగ్రహాన్ని కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు, శ్రీరమా సత్యనారాయణస్వామి విగ్రహాన్ని మాశెట్టి హరిబాబు నర్మద దంపతులు, లక్ష్మీనారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను జెల్లా నాగేశ్వరరావు హేమలత దంపతులు, అమ్మవారి శ్రీ చక్రాన్ని గుండ్రెడ్డి సైదిరెడ్డి చంద్రకళ దంపతులు, అమ్మవారి ఉత్సవమూర్తి ఎం.శ్రీనివాసరెడ్డి అరుణ దంపతులు విరాళంగా ఇవ్వగా ఆలయ ప్రధాన అర్చకులు మోదుగు శ్రీనివాసాచార్యులు, వేద పండితులు నాని, కిషోర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు,



నూతన విగ్రహాల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు కె.సూరిబాబు, కొణతం కృష్ణరెడ్డి, జగిని సురేష్, ఆర్‌వి.రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 08 ప్రభాతవార్త*

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజూర్‌నగర్‌డివిజన్ కమిటి ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్లకు వచ్చిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌తో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులన్నీ కార్పోరేట్ హాస్పటల్‌లో అనుమతి పొందాలే చూడాలని, ప్రతి జర్నలిస్ట్ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా పని చేసే ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్ల స్థలాలు కేటాయించి డబల్



బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డివిజన్ అధ్యక్షుడు రావుల రాజు, ముళ్ల నగేష్, బుడిగె శంకర్, సట్టు శ్రీను, జగదీష్, అశోక్, రవీందర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 08 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని కందులవారిగూడెం గ్రామపంచాయితీలోని పల్లె ప్రకృతివనం, క్రీడా మైదానంను సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీలలో పల్లె ప్రకృతివనాలు, వైకుంఠదామాలు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య శాలువాతో, పూలమాలతో జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, ఏపివో శేఖర్ పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వెల్లివిరియాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

శ్రీశ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా ఉండాలని అంతటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర గ్రామంలో అయ్యప్ప మాలాధరుల ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు నర్సింహ్మాచారి అర్చకత్వంలో నిర్వహించిన హనుమాన్ యజ్ఞం మరియు అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కఠిన దీక్షతో 41 రోజులు మాలధారణ గావించి ఇరుముడితో అయ్యప్పలు శబరిమలైకు , ఆంజనేయ మాలాధరులు కొండగట్టుకు వెళ్ళి మొక్కులు చెల్లించుకుంటారని ఆయన అన్నారు. మాండ్ర దేవాలయ అభివీద్ధికి తప్ప కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం నిర్వాహకులకు 20 వేల రూపాయలు అందించారు. కార్యక్రమంలో మాండ్ర గ్రామ ప్రజలు, ఆంజనేయ మరియు అయ్యప్ప స్వామి మాలాధరులు పాల్గొన్నారు.

# 13 యూనిట్ల పెరటికోళ్లు మంజూరు డాక్టర్ రమాదేవి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలానికి 13 పెరటికోళ్లు మంజూరైనట్లు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. గురువారం స్థానికంగా అమె మాట్లాడుతూ జిల్లా వెటర్నరీ అనిమల్ హస్బెండరీ కార్యాలయం, నల్లగొండ పేరు మీద రూ.600 డిడి తీసి రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కో యూనిట్‌కు నెల రోజుల వయస్సు ఉన్న 25 కోడిపిల్లలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి: రవినాయక్

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ధీరావత్ రవినాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని గురుకుల కళాశాలలో నిర్వహించిన సదస్సులో అయన పాల్గొని మాట్లాడుతూ నూతన విద్యా విధానంతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఉన్నత విద్య కోర్సులలో కులవృత్తులను చేర్చి విద్యార్థులకు శాస్త్రీ సాంకేతిక విద్యా విధానాన్ని దూరం చేయాలనే దురుద్దేశం ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసేంత వరకు ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు ముడావత్ రవినాయక్, జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్, అజయ్‌కుమార్, జగన్, వీరన్న, శ్రీను, ఉపేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఫ్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్య

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



వివాహిత ఫ్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్యకు పాల్పడిన ఘటన గురువరం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఇందిరమ్మకాలనీలో వటి్టకోటి శ్రీనివాస్-పద్మ దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే కుమారెను పాల ప్యాకెట్‌కు పంపించిన అనంతరం పద్మ(38) ఇంట్లోని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది. అప్పటికే ఇంటికి తిరిగి వచ్చిన కుమార్తె స్థానికులను పిలిచింది. 100కు సమాచారం ఇచ్చారు. ఈ నేపధ్యంలో స్థానికులు రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందిందని తెలిపారు. అర్థిక ఇబ్బందుల కారణంగా సదరు వివాహిత అత్మహత్య చేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ గెలుపు పార్టీ శ్రేణుల సంబరాలు

*కొండమల్లేపల్లి,08,డిసెంబర్,ప్రభాతవార్త:*



హిమచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఆకంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపట్ల కొండమల్లేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

# అధికార యంత్రాంగాన్ని కుదిపేస్తున్న పెన్షన్‌ల వ్యవహారం

## తీగ లాగితే డొంక కదులుతుంది

## సమగ్ర విచారణకై ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్




*గుండాల, డిసెంబర్ 08 ప్రభాతవార్త :*
పెన్షన్‌ల పంపిణి వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమాలపర్వం జిల్లా అధికార యంత్రాంగాన్ని కుదిపేరిసిన వాతావరణం కనిపిస్తుంది. ఏండ్ల తరబడి చనిపోయిన పెన్షన్




లబ్ధిదారుల నిధులు స్వాహా చేసిన సంఘటన మండలంలోని అనంతారం గ్రామంలో ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై విచారణ జరుపుతున్నా కొద్ది అనేక అవకతవకలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయంపై సమగ్ర విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో డిఆర్‌డిఏ పీడి క్షేత్రసా యిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మెసెంజర్‌ల పేరుతో చనిపోయిన పెన్షన్ లబ్ధిదారుల వ్యవహారంపై స్పష్టమైన విచారణ జరిపి నివేధికలు అందించాలని ఎంపిడిఓకు మౌకిక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే వాస్తవంగా మంచంలో పడుకుని నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుల, వితంతువుల, వివకాలంగుల లబ్ధి దారులతో పాటు వేలి ముద్రలు పడని లబ్ధిదారులకు మెసెంజర్ల ద్వారా డబ్బులను బయోమెట్రిక్ విధానం ద్వారా చెల్లింపులు జరపాలని నిబంధనలు ఉన్నాయి. కొంతమంది పెన్షన్ బట్వాడా నిర్వహకులు నిబందనలు గాలికి వదిలేసి చనిపోయిన లబ్ధిదారులు పేరుమీద నేలల తరబడి డబ్బులు దర్జాగా డ్రా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చనిపోయే నాటికి నెల ముందు స్వయంగా పెన్షన్ లబ్ధిదారులు బయోమెట్రిక్ విధానంలో పెన్షన్ డబ్బులు తీసుకుంటే చనిపోయిన మరుసటి నెల నుండే మెసెంజర్ ద్వారా సుమారుగా 23 నెలల పాటు పెన్షన్ డబ్బులు డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఇటీవల జిల్లాలో నూతనంగా 24,976 మందికి పెన్షన్‌లు మంజూరు చేస్తే అందులో ఒకనెల తిరగకముందే సుమారుగా 2000 మంది పెన్షన్‌లను వివిద కారణాల సాకు చూపుతూ తొలగించారు. మండలం లోని గంగాపురం గ్రామానికి చెందిన బుష్కె అయిలయ్య పెన్షన్ ఐడి నెం.వైడిబిసిడిఓ 6885 ద్వారా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తే సదరు కుటుంబంలో వికలాంగుల పెన్షన్ పొందుతున్నారని పెన్షన్ మంజూరి నుండి తొలగింపుకు గురిచేశారు. వాస్తవంగా వికలాంగుల పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు ఎంతమంది ఉన్నా అర్హులైన వృద్ధాప్య, వితంతు, గీత, చేనేత లబ్ధిదారులకు పెన్షన్‌లు మంజూరు చేయవచ్చని నిబంధనలు ఉన్నా అయిలయ్యకు మాత్రం వృద్ధాప్య పెన్షన్ నుండి తొలగించారు. అనర్హుల పేరుతో అర్హులను తొలగింపుగు గురిచేయడం ఒక ఎత్తైతే ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి గత కొంతకాలంగా సదరు కుటుంబాల నుండి పెన్షన్‌లు పొందుతున్న సంఘటనలు ఉన్నా అధికారులు వాటి జోలికి వెల్లడంలేదు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గత సంవత్సర కాలంగా చనిపోయన లబ్ధిదారులు వివరాలు సేకరించి చనిపోయిన తర్వాత వారి పేరుమీది నెలల తరబడి నిధులు స్వాహా చేసిన బాధ్యులపై కొరడా జులిపిస్తే పక్కదారి పట్టిన లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాలోకి చేరే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే. అర్హులైన పెన్షన్ లబ్ధిదారులను తొలగింపుకు గురిచేయకుండా మరోమారు విచారణజరిపి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణలో టీ.ఆర్.ఎస్ హ్యాట్రిక్ ఖాయం

*సూర్యాపేట, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*
మీడియాలో సంచలనాల కోసమే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పునరేకీకరణ అంశంపై మాట్లాడుతున్నారని , అసంబద్ధమైన అంశంపై మాట్లాడటం తెలితక్కువతనమే అవుతుందని మండిపడ్డారు. తెలంగాణా విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా తో మాట్లాడిన మంత్రి విభజన అంశం పై ఉండవల్లి వేసిన కేసు ఇప్పుడు అప్రస్తుతమన్నారు. ఆనాడు బలవంతంగా కలిపితే 60 ఏళ్ళు పోరాటం చేసి తెలంగాణ విభజన సాధించామని అన్నారు. విభజన జరిగితే ఎం ఆశించారో ఆ ఆశయాలకు తగ్గట్టుగా తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఇప్పుడు ఇప్పుడు తెలంగాణ ఆంధ్ర కలవడం సాద్యమేనా అని ప్రశ్నించారు మంత్రి . గుజరాత్ లో సరైన ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే బీజేపీ



విజయం సాధించిందని , కాంగ్రెస్ దేశ ప్రజలను గాలికి వదిలేసింది విమర్శించారు. గుజరాత్ లో ఎన్నికలు జరుగుతుంటే రాహుల్ ఎక్కడో పాద యాత్ర చేస్తే ఓట్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఢిల్లీలో బీజేపీ కి ఆప్ ప్రత్యామ్నాయం గా ఆవతరించడం వల్లే విజయం సాదించిందన్నారు. తాజా ఫలితాలు దేశంలో మోడీకి ప్రత్యామ్నాయం కావాలని తెలియజేస్తుందని అందుకే దేశ ప్రజలు కేసీఆర్ ని ప్రత్యామ్నాయంగా కోరు కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని , అభివృద్ధిని అడ్డుకుని బీజేపీ దేశద్రోహం చేస్తుందన్నారు. సీబీఐ , ఈడీ , ఐటీ లతో దాడులు చేసి రాజకీయ పార్టీలను , వ్యాపారస్థులను టార్గెట్ చేస్తుందని, వ్యాపారాలను దెబ్బదీసి తద్వారా పేద ప్రజలకు ఉపాధి లేకుండా దుర్మార్గం చేస్తున్న బీజేపీ కుట్ర లను ప్రజలు గమనిస్తున్నారని ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణా ప్రజల మనసుల్లో నుండి టీఆర్ఎస్ వేరు చేయలేరని కచ్చితంగా రానున్న ఎన్నికల్లో మళ్లీ తామే అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు.

# వికలాంగుల అభ్యున్నతి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యం

*తుంగతుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*
వికలాంగుల అభ్యున్నతి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు నేంద్ర మల్లారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్ వద్ద టిఆర్ఎస్ నాయకులతో కలిసి దివ్యాంగులు, ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో దివ్యాంగులను గుర్తించి, ఉచిత విద్య, ఉపాధి పింఛన్లు, వాహనాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. సూర్యాపేట జిల్లాలో అడగగానే2 కోట్ల వ్యయంతో నూతన బిల్లింగ్ కు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కటకం వెంకటేశ్వర్లు చెరుకు పరమేష్ తడకమల్ల రవికుమార్ మధు శ్రీకాంత్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కటకం బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సయ్యద్ నాయకులు జలగం శ్రీరాములు మండల అధ్యక్షులు గుండాల కోమరయ్య నాయకులు మామిడి విజయ్ తదితరులు పాల్గోన్నారు.



# మంత్రి పరామర్శ

*ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకటయ్య సతీమణి మాల్సు రమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం మంత్రి జ గదీశ్ రెడ్డి మాల్సు రమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూడి నరసింహారావు, బత్తుల ప్రసాద్ స్థానిక సర్పంచి మల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు ఉప సర్పంచ్ ఆరోగ్య జానయ్య మాజీ ఎంపీటీసీ డానియల్, గోవర్ధన్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హోం శాఖ మంత్రి కలిసిన ఎండీ షాబూ

*ఆలేరు టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రం నికి చెందిన టీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండీ షాబోద్దీన్ బువనగిరి పట్టణంలో జరిగిన గల జమాల్ బారే దర్గా ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మముద్ అలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యండి అశు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

## ...... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



*నల్లగొండ కలెక్టరేట్,08, డిసెంబర్,ప్రభాతవార్త:*
మన ఊరు మన బడి పనులు నాణ్యతా ప్రమాణాలతో వె ంటనే పూర్తిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మన ఊరు, మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై హైద్రాబాద్ నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ, సంచాలకు ల దేవసేన తదితర ఉన్నాతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతోసమీక్షించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచననుండి వచ్చిన ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి నిధుల కొరత లేదని , పాఠశాలలో నాణ్యత మ్రాణాలతో పనులు చేపట్టి క్రీడా ప్రాంగణంతో పాటు పాఠశాలలో అన్ని మౌళిక వసతులతో అందంగాతీర్చిదిద్దాలని అన్నారు. అదేవిదంగా పాఠశాల పరిశుభధత్ర, గ్రామ పంచాయితి బాధ్యత తీసుకోవాలని, అందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులు పనులు పూర్తి అయినవాటి బిల్లులు మంజూరు అయ్యేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని , ప్రభుత్వ ఇనబంధన ప్రకారం కలర్‌స, బ్లాక్ బోర్డు, కిచెన్ షెడ్ , గ్రీనరీ తదితర12 రకాల పనులు పూర్తిగా నాణ్యతతో చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులుప పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, డిఈవో భిక్షపతి, పిఆర్ ఆర్అండ్ బి ఈఈ లు పాల్గొన్నారు.